LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

జమీన్‌రైతు

D.R. UTTHAMA ★★★ HOTEL

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- వెజిటేరియన్ భోజనం Rs. 59/-
- నాన్ వెజిటేరియన్ భోజనం Rs. 74/-
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ వుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లతే (అన్ని టార్క్‌లతో కలిపి).

Signature Club Members only avail 20% Discount.

Phones : 317777 - 10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 73 సంచిక : 28 12.7.2002 శుక్రవారం 12 పేజీలు వెలిప్రతి : రూ.3.00లు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

ప్రభుత్వం గొంతుకు అడ్డం పడిన బియ్యం గింజలు

రాష్ట్రంలో స్థానిక సంస్థలకు అధికారాల బదలాయింపు వ్యవహారం కోర్టుకు ఎక్కింది. రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం, జిల్లా పరిషత్ ఛైర్మన్ల సంఘం కల్సి సంయుక్తంగా దాఖలు చేసిన రిట్ పిటీషన్ హైకోర్టు విచారణకు అనుమతి పొందడంతో, రాష్ట్ర ప్రభుత్వం ఇరుకున పడి పోయింది.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు మొదటి నుంచి స్థానిక సంస్థలంటే చిన్న చూపు. వీటి వల్ల ఉపయోగం లేదని, వాటిని బలోపేతం చేస్తే గ్రామ స్థాయిలో చిక్కులు చీకాకులు పెరిగిపోతాయని ఆయన భయం. అందువల్లనే పంచాయతీ ఎన్నికలను సాధ్యమైనంతగా వాయిదా వేయడం ఆయనకు అలవాటు. ఎన్నికలు జరిపిన తర్వాత కూడా పంచాయతీలు, జిల్లా పరిషత్‌లు, మండలాలలో ఎన్నికైన ప్రతినిధుల మీద అధికారుల పెత్తనం పెట్టడం సాంప్రదాయమై పోయింది.

జిల్లా పరిషత్‌లో సిఇఓ సర్వాధికారి; ఛైర్మన్ కేవలం నామమాత్రం. ఏ నిర్ణయం తీసుకోవాలన్నా సిఇఓ అనుమతి తప్పనిసరి; అదే సిఇఓ తీసుకునే నిర్ణయంలో ఛైర్మన్ సంప్రదింపు అవసరం లేదు. జిల్లా పరిషత్ క్రింద పని చేయవల్సిన ఇంజనీరింగ్ విభాగం, విద్యా సంస్థలలో ఛైర్మన్ ప్రమేయం దాదాపు శూన్యం. ఇదివరకు బదలీల అధికారమైనా వుండేది; ఇప్పుడు కౌన్సిలింగ్ విధానం ప్రవేశ పెట్టి అది కూడా లేకుండా చేశారు.

పనికి ఆహార పథకంపై హైకోర్టు విచారణ జరిపితే వందలాది అధికారుల ఉద్యోగాలకు ఎసరు వస్తుంది

మండలాల సంగతి చెప్పనే పని లేదు; జన్మభూమి కార్యక్రమాల అమలు కోసమని నోడల్ అధికారులను నియమించడం మన రాష్ట్రంలో సాంప్రదాయమైంది. నోడల్ అధికారులు మండల డెవలప్‌మెంట్ అధికారి కంటే సీనియర్లు; అందువల్ల ఎమ్మార్వో కూడా వారు చెప్పినట్లు వినాల్సిందే. మండలాధ్యక్షుడు కేవలం ఉత్సవ విగ్రహం. మండల సమావేశాలు జరపడానికి తప్ప మరిదేనికీ పనికి రాడు. మండల సమావేశాలు ఒక వ్యర్థ ప్రహసనాలు; కనీసం మండలంలో పని చేసే అధికారులు కూడా ఆ సమావేశాలకు హాజరు కారు; మండలంలోని గ్రామాలలో చేపట్టవల్సిన అభివృద్ధి పనులపై నిర్ణయం తీసుకునే అధికారం ఈ సమావేశాలకు లేదు; నోడల్ అధికారులదే ఆ పెత్తనం.

జిల్లా స్థాయిలో డిడిఆర్‌సి అని ఒక సంస్థ ప్రవేశపెట్టి, ఇన్‌ఛార్జి మంత్రిని దానికి అధ్యక్షుడ్ని చేసి, జిల్లాలో చేపట్టే ప్రతి పనిలో ఆయనదే నిర్ణయంగా పాటిస్తున్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు ఇతర జిల్లాలకు చెందిన వారు; వారికి జిల్లా పరిస్థితులు తెలియవు; తెలుగుదేశం ఎమ్మెల్యేలు చెప్పిన పనులు మాత్రమే మంజూరు చేస్తున్నారు.

ఇట్లా ప్రతి దశలోనూ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఈ దుర్మార్గంపై జిప ఛైర్మన్లు, మండల అధ్యక్షులు పలుసార్లు పోరాటాలు చేశారు. కాని ప్రభుత్వం పట్టించుకోలేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులన్నిటిని జన్మభూమి, పనికి ఆహార పథకం వంటి పథకాల పేరుతో స్థానిక సంస్థలకు సంబంధం లేకుండా నోడల్ ఆఫీసర్ల ద్వారా నేరుగా జరిపిస్తున్నారు. తమ మండలంలో ఏ గ్రామంలో ఏమి పని జరుగుతూంది అన్న సమాచారం కూడా మండల అధ్యక్షుల దగ్గర వుండడం లేదు; వాటి మీద పర్యవేక్షణాధికారి కూడా లేడు.

ఈ స్థితిలో జిప ఛైర్మన్ల ఫోరం హైకోర్టును ఆశ్రయించడంతో ప్రభుత్వం ఇరకాటంలో పడిపోయింది. హైకోర్టు ఈ రిట్ పిటిషిన్ విచారణకు తీసుకోవడమే కాకుండా - పనికి ఆహార పథకం అమలుపై తమకు నివేదిక సమర్పించాలని ఆదేశించడంతో ప్రభుత్వాధికారులు హడలి పోతున్నారు. ఈపథకం క్రింద దాదాపు 3600 కోట్ల రూపాయల విలువైన బియ్యం ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. ఒక్క ఏడాదిలో ప్రణాళికతో సంబంధం లేకుండా, బడ్జెట్ ప్రతిపాదనలలో ప్రస్తావన లేకుండా ఇంత పెద్ద మొత్తం నిధి రాష్ట్ర ప్రభుత్వానికి అందడం వూహించని విషయం. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధి పట్ల ఏ కొంచెం చిత్త శుద్ధి వుండినా ఈ నిధులతో గ్రామాలను అద్భుతంగా అభివృద్ధి పరిచి వుండవచ్చు. కాని దొరకక దొరకక దొరికిన ఈ అవకాశాన్ని తన పార్టీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి

కారవ 7వ పేజీలో

నామినేటెడ్ పదవుల పందారంతో అసంతృప్తి తేనెతుట్టె మళ్లీకదులుతున్నది!

రెండున్నరేళ్ల నుంచి వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ వస్తున్న నామినేటెడ్ పదవుల పంపకాన్ని ప్రారంభించాడు ముఖ్యమంత్రి. ఎపిఎస్ఆర్టిసి, ఎపిఎస్ఎఫ్‌సి, టిటిడి వంటి కీలక పదవులకు మంత్రిత్వాలు ఇవ్వలేక పక్కన పెట్టిన వారిని నియమించడం ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయమే. ఆర్టిసి, టిటిడి పదవులు మంత్రిత్వాలకంటే ముఖ్యమైనవి. రాజకీయంగా వాటికి చాలా ప్రాధాన్యత వుంది. అయితే చంద్రబాబు వీటి నియామకాల పట్ల ఎందువల్లనో పెద్దగా ఆసక్తి చూపడు. తొలి మంత్రి వర్గం ఏర్పాటు నాటి నుంచి వీటిని వాయిదా వేస్తూనే వస్తున్నాడు. ఎందరో తెలుగు నేతలు చకోర పక్షుల వలె వాటి కోసం ఎదురు చూస్తూ రెండు స్పరేళ్లు కాలం గడిపారు. ఈ పదవుల పందారం పల్ల సంతృప్తి కంటే అలుకలు, అసంతృప్తులు ఎక్కువగా వస్తాయన్న సంగతి ముఖ్యమంత్రికి బాగా తెలుసు. పదవి తీసుకున్న వాడికి సంతోషం వుండదు; మంత్రిత్వం అడిగితే ఈ ముష్టి విసిరేశారని ఈసడిస్తూ తీసుకుంటాడు; రాని వారు మాత్రం ఇక తమకు ఈ పార్టీలో వచ్చేది ఏమీ వుండదు అనే నిరాశతో శాపనార్థాలు పెడతారు. అందువల్లే ఎన్నాళ్లు గడిచినా మాటలు చెప్పి వాయిదావేయడం తప్ప నిర్ణయం తీసుకోకుండా తలాయించాడు.

అనుకున్నట్లే జరిగింది ఇప్పుడు కూడా ఆర్టిసి ఛైర్మన్ పదవిని ముత్యం రెడ్డికి ఇవ్వజూపారు; ఆయన అందుకు సిద్ధపడలేదు. ఆర్టిసి దివాలా స్థితిలో వుంది; మరొక ప్రక్క దాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులకు అమ్మజూపుతున్నారన్న ప్రచారం వుంది. ముఖ్యమంత్రి తన ఆత్మ బంధువులు ఎవరో ఒకరికి ఆర్టిసిని హస్తగతం చేస్తాడు; తాను అధ్యక్షుడుగా వున్నప్పుడు ఆర్టిసిని అమ్మేశారన్న అపనింద, అందులో అవినీతికి పాల్పడ్డాడన్న చెడ్డపేరు తనకు వస్తుంది కాబట్టి ఈ పదవి నాకు వద్దు అని తేల్చి చెప్పాడు ముత్యంరెడ్డి. ఆయన అంత స్పష్టంగా నిరాకరించడంతో చంద్రబాబు బిత్తర పోయాడు.

కారవ 11వ పేజీలో

చేవలేని పిసిసి పెత్తందార్లతో కాంగ్రెస్ చతికిలబడి పోతున్నది!

రాను రాను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో నిర్వేదం, నిర్లిప్తతలు పెరిగి పోతున్నాయి. గాంధీ భవన్‌లో శ్మశాన నిశ్శబ్దం తాండవిస్తున్నది. సిఎల్పీ కార్యాలయం కూడా ఎప్పుడు చూసినా బోసి పోయి కన్పిస్తున్నది. ఎవరిలోనూ ఉత్సాహం లేదు; ఏ విషయం పట్ల ఆసక్తి లేదు. ఎంత చేసినా తెలుగు దేశం పార్టీని కాని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కాని ఏమీ చేయలేమన్న నిరాశతో క్రుగ్గి పోతున్నారు కాంగ్రెస్ వాదులు. క్రింది స్థాయి కార్యకర్తల నుంచి, పైనుండే నేతల వరకు ఇదే నిర్లిప్త ధోరణి.

పార్టీ భవిష్యత్తు పట్ల నేతలలో, కార్యకర్తలలో నమ్మకం కల్గించవల్సిన బాధ్యత ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీది; కాని దాని అధ్యక్షుడు సత్యనారాయణరావు అంటే కాంగ్రెస్ వాదులకి ఎగతాళి అయి పోయింది. ఆయన ఎప్పుడు ఏమి మాట్లాడతాడో, ఎప్పుడు ఏమి చేస్తాడో ఎవరికీ తెలియదు. రాజకీయ విరమణ చేసి, కరీంనగర్‌లో విశ్రాంత జీవితం గడుపుతుండిన సత్యనారాయణరావును తీసుకవచ్చి పిసిసి పెత్తనం అప్పచెప్పి పెద్ద పొరపాటు చేసింది కాంగ్రెస్ అగ్ర నాయకత్వం. ఆయన రాజకీయాలలో చురుకుగా పాల్గొన్న నాటికి, నేటికి ఒక తరం వ్యత్యాసం వుంది. ఇప్పటి కాంగ్రెస్ వాదులలో అధికభాగం ఆయనకు అపరిచితులు; ఇప్పటి రాజకీయ పోకడల పట్ల అవగాహన లేదు; ప్రతిపక్షంలో పార్టీని నడిపించే అనుభవం అసలే లేదు; ఇందిరమ్మ సన్నిహితుడుగా విపరీతమైన పలుకుబడితో వ్యవహారాలు నడిపినవాడాయన. ప్రతిపక్షం అంటే అందుకు పూర్తి విరుద్ధం. వీధి పోరాటాలు చేయడం ప్రతిపక్షం శైలి. అది సత్యనారాయణ రావుకు బొత్తిగా సరిపడడం లేదు. కార్యకర్తలకు ఎప్పటికప్పుడు ఏదో ఒక కార్యక్రమం అప్పచెప్పి, మార్గదర్శకత్వం నెరపి, రాష్ట్రమంతా విస్తృతంగా తిరిగి పార్టీని ఉత్తేజ పరచడం పిసిసి అధ్యక్షుడి విధి. ఆ కోణం నుంచి చూస్తే సత్యనారాయణరావు పూర్తిగా విఫలమౌతున్నాడు.

గాంధీ భవన్‌లో కూర్చుని పిచ్చి పిచ్చి పత్రికల ప్రకటనలు చేయడం తప్ప ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి ఎంత మాత్రం ప్రయత్నం చేయడం లేదాయన. పత్రికల వారు కన్పిస్తే మాత్రం శివం వచ్చిన వాడి వలె వూగి పోతాడు. ఎంతో సున్నితమైన నక్సలైట్ల సమస్య విషయంలోనూ బాధ్యతారహిత ప్రకటనలు చేస్తాడు. తాను పిసిసి అధ్యక్షుడ్ని, తాను చెప్పే మాటలు పార్టీ విధానాలుగా పరిగణనావుతాయన్న స్పృహ ఆయనలో ఎంత మాత్రం వుండదు. ఆ ప్రేలాపనలు అలవాటైపోయి, ఇందిరమ్మ మీద అవాకులు చెవాకులు వాగాడు; అవి సోనియా గాంధీ దృష్టికి వెళ్లి మెడకు వురి పడింది. దాన్నుంచి తప్పించుకోవడానికి ఆయన తల ప్రాణం తోకకు వచ్చింది. రాష్ట్ర కాంగ్రెస్‌లో ఏ వర్గం లేదా నేత కూడా ఆయనతో కల్సి పని చేయడానికి ఇష్టపడడం లేదు. సిఎల్పీ నేత రాజశేఖరరెడ్డితో కూడా ఇటీవల బెడిసినట్లుంది. ఆ మధ్య రాజ్యసభ టిక్కెట్ ఇప్పిస్తాడన్న ఆశతో రాజశేఖర రెడ్డి కూర్చోమంటే కూర్చుని, నిల్చోమంటే నిల్చుని వూడిగం చేశాడు. అది జరగక పోవడంతో రాజశేఖరరెడ్డిని వదిలేశాడు. రాజ్యసభ ఎన్నికల నాటి నుంచి సత్యనారాయణ రావు గారికి పార్టీ పట్ల ఆసక్తి కూడా తగ్గిపోయింది. ఒక్క కార్యక్రమం చేపట్టడం లేదాయన.

పిసిసి అధ్యక్షుడిగా పదవి స్వీకరించి రెండేళ్లు పూర్తి అయినా ఒక్కసారి కూడా జిల్లా పర్యటన చేయలేదు. ఆయన్ను పిల్చుకపోయి సభ పెట్టాలన్న ఆలోచన జిల్లా స్థాయి నేతలలోనూ కల్గడం లేదు. పిసిసి నేత పట్ల పార్టీ నేతలలో, కార్యకర్తలలో ఇంత చులకన భావం ఏర్పడడం విచారకరం.

ఇది రైతుల స్వంత ఫ్యాక్టరీ - అమ్మడానికి ఎవరికీ హక్కులేదు?

కోవూరు చక్కెర ఫ్యాక్టరీ నిర్వహణ తన సాధ్యం కాదని ప్రభుత్వం భావిస్తే యాజమాన్య బాధ్యత రైతులకు అప్పచెప్పి వాయిదాల పద్ధతిలో దాని విలువ వెనక్కి తీసుకోవచ్చు; 29కోట్ల విలువ చేసే ఫ్యాక్టరీని పన్నెండు కోట్లకు అమ్మచూపడం అన్యాయం; ఈ దుర్మార్గాన్ని నివారించడానికి ప్రతి రైతు రోడ్లోకి వచ్చి ఆందోళన చెయ్యాలి.

కోవూరు షుగర్ ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టింది ప్రభుత్వం; దానికి చూపిస్తున్న సాకు - 6కోట్ల రూపాయల నష్టంలో వుందని! ఒక్క కోవూరే కాదు, రాష్ట్రంలోని మరొక ఏడు సహకార చక్కెర కర్మాగారాలను కూడా తెగనమ్మబోతున్నారు. ఇందులో అత్యంత లాభాలలో నడిచే ఆముదాల వలస వంటి ఫ్యాక్టరీలు కూడా వున్నాయి. వీటికోసం వందల సంఖ్యలో కొనుగోలుదారులు పోటి పడుతున్నారు. తమిళనాడు, మహారాష్ట్ర నుంచి కూడా పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్ వచ్చి మకాం పెట్టివున్నారు. వున్నత స్థాయిలో బేరసారాలు జరుగుతున్నాయి. ఫ్యాక్టరీ విలువకు వారు చెల్లించేది కొంచెం; సంబంధిత అధికారులకు, మంత్రులకు ముడుపు కట్టి ఇవ్వబోయేది జాస్తి.

చంద్రబాబు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ, సహకార రంగ పరిశ్రమల అమ్మకం ఒక ఉద్యమం వలె చేపట్టిన సంగతి తెల్సిందే. హైదరాబాద్‌లోని ఆల్విన్ వంటి బంగారు బాతు గుడ్లు పెట్టే పరిశ్రమను కూడా కూటి నీళ్ల ధరకు ఓల్టాస్ కంపెనీకి అమ్మిన ఘనుడాయన. సహకార స్పిన్నింగ్ మిల్లులనైతే గాలికి పోయే పేలపిండి రామార్పణం అన్నట్లు ధారాదత్తం చేశారు. నెల్లూరు స్పిన్నింగ్ మిల్లు సంగతి కూడా అంతే కదా? విశాలమైన, విలువైన స్థలం కల్గిన మన మిల్లును కేవలం 10కోట్లకు తన ఆత్మ బంధువుకు అప్పచెప్పాడు. మిల్లు పాత సామానుకు వేసి, స్థలం మాత్రం ప్లాట్లు చేసి అమ్మితే వారికి పాతిక కోట్ల వరకు లాభం వస్తున్నది.

కోవూరు షుగర్ ఫ్యాక్టరీ గతి కూడా అంతే. నెల్లూరు, కోవూరు డెల్టా రైతాంగానికి ప్రాణ ప్రదమైన పరిశ్రమ ఇది. దీన్ని తమ స్వంతంగా భావించే వారెందరో వున్నారు. ఇటువంటి మానసిక అనుబంధం ఏర్పడడానికి కారణం వుంది. కేవలం వరి పైరు మీదనే ఆధారపడి, వ్యవసాయం పట్ల విరక్తి చెందే సమయంలో షుగర్ ఫ్యాక్టరీ వచ్చింది మనకు. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పుణ్యం అది. మొదట మొదట ఫ్యాక్టరీ వల్ల రైతులకు లాభం కంటే నష్టం ఎక్కువన్న మాట నిజమే. అసలు షుగర్ ఫ్యాక్టరీ అంటేనే రైతులు భయపడేవారు. చెరకురా చెడెదవు అనే సామెత పల్లెటూళ్లలో ప్రాచుర్యం వుండేది ఆ రోజుల్లో. అంతకు క్రితం స్వర్గీయ గునుపాటి రామచంద్రారెడ్డి గారు డేవిస్‌పేటలో నెలకొల్పిన బండసారి చక్కెర ఫ్యాక్టరీ రైతుల కొంప ముంచటంతో దీని పరిస్థితి కూడా అంతే అనుకున్నారు. రైతులలోని ఈ భయాందోళనల వల్ల ఫ్యాక్టరీ కట్టిన కొత్తల్లో సరిపడా చెరకు దొరికేది కాదు. వారిని మెప్పించి, నచ్చచెప్పి, చెరకు వేయించడానికి చాలా కష్టపడవల్సి వచ్చింది. కాని 1980 తర్వాత ఫ్యాక్టరీ వల్ల ఈ రెండు తాలూకాలలో రైతులు చాలా లాభపడ్డారు. జిల్లా రైతాంగానికి వాణిజ్య పంటలలోని లాభాల రుచి చూపిన మొదటి సంస్థ ఇది. ఒక దశలో ఫ్యాక్టరీ షేర్లు బంగారు కంటే ప్రియం అనిపించాయి. ఒక్కొక్క షేర్ 1000 రూపాయల వరకు అమ్ముడు పోయింది. ఫ్యాక్టరీ షేర్ కల్గిన రైతులు అదృష్టవంతులుగా పరిగణింపబడేవారు. షేర్లు కల్గిన రైతులకు మాత్రమే చెరకు వేసుకునే అవకాశం కల్పించడంతో వాటి కోసం ఎగబడ్డారు.

ఒక రకంగాదా ఇప్పటి అధ్యక్షుడు సామంతు సుబ్బారెడ్డి పుణ్యమే ఈ వ్యామోహానికి కారణం. అధికారుల పాలనలో నష్టాలలో పడిన ఫ్యాక్టరీని రాత్రింబవళ్లు కష్టపడి పని చేసి లాభాలలోకి తెచ్చారాయన. కెసిపి వంటి ప్రైవేట్ ఫ్యాక్టరీలకు ధీటుగా పని చేయించాడు. చక్కెర రికవరీ, సకాలంలో క్రషింగ్, కొత్త వంగడాల పరిచయం, రైతులకు సబ్సిడీల పంపకం, చెరకు వేసే ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం తదితర అంశాలన్నిటిలో ప్రసంశనీయ ప్రగతి సాధించారు. దానితో వరుసగా మూడేళ్ల పాటు జాతీయ అవార్డులు లభించాయి. ఎప్పుడూ బ్యాంక్ అకౌంట్లలో ఒకటికి రెండు కోట్ల నిలవవుండేది. ఆ నిల్వలలో నుంచి రైతులకు ప్రభుత్వ మద్దతు ధర కంటే అధికంగా చెల్లించేవారు.

అయితే నాలుగేళ్ల క్రితం ఆయన తప్పుకోగానే మళ్లీ కథ మామూలే. మేనేజింగ్ డైరక్టర్లనబడే అధికార రాబందువులు ఫ్యాక్టరీని మూలుగులతో సహా పీల్చి పిప్పి చేశారు. నిల్వలు హరించుక పోయి నష్టాలు పేరుక పోయాయి. రైతులకు సకాలంలో పంట విలువ కట్టించడమూ వీలు కాని పరిస్థితి. కో ఆపరేటివ్ బ్యాంక్ ఫ్యాక్టరీకి అడ్వాన్స్ ఇవ్వడం మానివేసింది. మరొక ప్రక్క చక్కెరకు గిరాకీ లేక గోడౌన్లలో నిలువలు పేరుకపోయాయి. ఇప్పటికీ దాదాపు 14కోట్ల రూపాయల చక్కెర కొనేవాడు లేక ఫ్యాక్టరీ గోడౌన్లలో మూలుగుతున్నది.

ఇటీవలే 16కోట్లు ఖర్చు పెట్టి ఫ్యాక్టరీ సామర్థ్యాన్ని రోజుకు 1250 టన్నుల నుంచి 2500 టన్నులకు పెంచారు. పాత యంత్రాలన్నిటికీ మరమ్మత్తులు చేసి ఆధునీకరించారు; ఫ్యాక్టరీ గొట్టం నుంచి పొగ, నలుసులు రాకుండా కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టారు. దాదాపు కొత్త ఫ్యాక్టరీ వలే తయారయ్యి వుంది ఇప్పుడు.

నిల్వ వున్న చక్కెర అమ్మి, ప్రభుత్వం మరికొంత సహాయం చేస్తే ఒకటి రెండేళ్లలో మన ఫ్యాక్టరీ మళ్లీ లేచి నిలబడగల్గుతుంది. కాని నష్టాలను సాకుగా చూపి ఏకంగా ఫ్యాక్టరీని తెగనమ్మడానికి సిద్ధపడుతున్నది ప్రభుత్వం.

ఎంతో దుర్మార్గమైన ఆలోచన ఇది. నిజానికి సహకార రంగంలోని పరిశ్రమలను వదిలించుకోవాలనే ఆలోచన ప్రభుత్వానికి వచ్చిన సమయంలో - వీటిని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మడం కంటే ఫ్యాక్టరీలో షేర్ హోల్డర్లైన రైతులకు యాజమాన్యం ఇవ్వాలనే ప్రతిపాదన ఒకటి చేశారు. ఇప్పుడైనా ఆ ప్రయత్నం చేస్తే ఎవరికీ అభ్యంతరం లేదు. ఇదే సామర్థ్యంతో కొత్తగా ఫ్యాక్టరీ కట్టాలంటే కనీసం 50కోట్ల రూపాయల వ్యయం అవుతుంది. తాడిపత్రి దగ్గర నాగార్జున కంపెనీ వారు నిర్మించిన గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ నిర్మాణ వ్యయం 60కోట్ల వరకు వుంటుంది. పైపెచ్చు మన ఫ్యాక్టరీకి విలువైన స్థలం వుంది. ఫ్యాక్టరీ ఆవరణ వైశాల్యం 100 ఎకరాలు; కోవూరు తాలుకాలో ఈ రోజు భూమి విలువ ఎకరాకు మూడు లక్షల వరకు వుంది. ఫ్యాక్టరీ భనాలున్న స్థలం కాక, చెరకు వంగడాల ప్రయోగాల కోసం మరొక 100 ఎకరాల సుక్షేత్ర మాగాణి భూమి కూడా సేకరించి పెట్టారు అప్పటిలో. అంటే ఫ్యాక్టరీ భూమి, స్థలం విలువ అయిదు నుంచి ఆరు కోట్ల వరకు వుంటుందన్న మాట. ఈ ఏడాది సామర్థ్యం పెంపకానికి పెట్టిన పెట్టుబడి 16 కోట్లు. పాత యంత్రాలు, భవనాలు, పరికరాలు విలువ పాత వస్తువుల ధర వేసుకున్నా కనీసం మరొక 10కోట్ల వరకు వుంటుంది. అంటే దొంగ చేతికి చిక్కిన ఇరవై తొమ్మిది కోట్ల విలువ చేసే మన ఫ్యాక్టరీని కేవలం 12కోట్ల 50లక్షల అంచనాతో అమ్మకానికి పెట్టింది ప్రభుత్వం.

దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు వారి దురుద్దేశ్యం; స్పిన్నింగ్ మిల్లు వలే ఇక్కడా ఎవరో చంద్రబాబు ఆత్మ బంధువులు, ఆత్మీయ స్నేహితులు తెరవెనుక రంగంలో వున్నట్లున్నారు; వారికి ఈ బంగారు గనిని మట్టి కుప్ప క్రింద అప్పచెప్ప చూస్తున్నారు.

నెల్లూరు, కోవూరు డెల్టా రైతాంగం సమస్తం నిరోధించవల్సిన దుష్ట ప్రయత్నం ఇది. సహకార రంగంలో ఫ్యాక్టరీని నడపకూడదన్నది ప్రభుత్వ నిర్ణయమైతే - చట్టం ప్రకారం దీని యాజమాన్య బాధ్యతలు రైతాంగానికి అప్పచెప్పి, వాయిదాల పద్ధతిలో ఫ్యాక్టరీ విలువ తీసుకోవడం ఒక్కటే సరైన మార్గం.



అమెరికాలోని డల్లాస్‌లో జరిగిన 'ఆటా' మహాసభల్లో లైఫ్ టైమ్ సర్వీస్ అవార్డును రాజ్యసభ సభ్యుడు, నెల్లూరీయుడు తిక్కవరపు సుబ్బరామిరెడ్డి అందిస్తున్న 'ఆటా' అధ్యక్షురాలు సంధ్యా ట్రస్టీ ప్రేమ్‌రెడ్డి

ప్రైవేటు వ్యక్తులకు దీన్ని ధారాదత్తం చేయడం సహించరాని నేరం.

ప్రైవేటు వ్యక్తులు షుగర్ ఫ్యాక్టరీల పట్ల అమిత ఆసక్తి ప్రదర్శించడానికి - కేవలం చక్కెర అమ్మకం కారణం కాదు. నిజానికి పాకిస్తాన్ వంటి దేశాలు మన కంటే తక్కువ ధరకు చక్కెర ఎగుమతి చేస్తున్నందు వల్ల ఆ వ్యాపారం లాభసాటి కూడా కాదు. చక్కెర ఫ్యాక్టరీలోని అసలైన మాధుర్యం - ఎథేనాల్ తయారీ. చక్కెర క్రషింగ్‌లో మిగిలే వ్యర్థ పదార్థం మొలాసిస్ నుంచి ఆల్కహాల్, ఎథేనాల్

తొలవ 11వ పేజీలో

ప్రాక్టీస్ పెట్టిన 17ఏళ్లలో చేసిన ప్రతి ఆపరేషన్ సక్సెస్ - జిల్లాలో ఏ హాస్పిటల్‌కు లేని అరుదైన రికార్డు సాగర్ హాస్పిటల్‌కు స్వంతం!

డా॥ పి.మోహన్‌రావు,
MS, DNB., (URO) స్టాన్లి హాస్పిటల్, మద్రాస్.
(MEMBER MADRAS UROLOGICAL SOCIETY)
యూరాలజిస్ట్/కిడ్ని, మూత్రనాళ సర్జన్

సామాన్య ప్రజలకు అందుబాటులోని ప్రత్యేక సేవలు

అత్యవసర సేవలు 24 గంటలు

1. కిడ్నికి సంబంధించిన అన్ని రకముల ఆపరేషన్లు, 2. LITHOTRIPSY కిడ్నిలోని రాళ్లను కరెంటుతో పగులకొట్టుట
3. ప్రోస్టేట్ గ్రంథి వాచితే కరెంటు ఆపరేషన్ TURP. కరెంటుతో ఇష్టంలేని వారికి ఓపెన్ (RETROPUBIC PROSTATECTOMY) ఆపరేషన్
4. కడుపులో నొప్పికి, పిల్లలు లేని మగవారికి, సెక్స్ సమస్యలకు, వి.డి.లకు VVF & UVF Repair

సాగర్ హాస్పిటల్
ఇందిరాభవన్‌రోడ్, నెల్లూరు - 1
ఫోన్: 322038 (హాస్పిటల్), 332163 (ఇల్లు)

లౌకికవాదానికి తిలోదకాలేనా?

గుజరాత్ పరిణామాల విషయంలో రాజకీయ పార్టీల అనాసక్తి, నిర్లక్ష్య ధోరణి ఆందోళన కలిగిస్తున్నాయి. అక్కడి నరేంద్ర మోడి ప్రభుత్వం ఎంత మతోన్మాదంగా ప్రవర్తిస్తున్నది అందరికీ తెలిసిందే. దాదాపు వెయ్యిమంది అమాయక ముస్లింల పూచకోతకు కారణ భూతమైన కిరాతక ప్రభుత్వమది; నాలుగు నెలల తర్వాత కూడా దాదాపు లక్షమంది ముస్లింలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని శరణార్థ శిబిరాలలో తలదాచు కుంటున్నారు. తమ ఇళ్లకు వెళ్లి సాధారణ జీవితాలు గడిపే సాహసం వారికి కల్గడం లేదు. సూపర్ పోలీసుగా పేరు పొందిన యం.యస్.గిల్ స్వయంగా పర్యవేక్షిస్తున్నప్పటికి గుజరాత్ మైనారిటీ ప్రజలలో ప్రభుత్వం పట్ల విశ్వాసం కల్గడం లేదు.

ప్రశాంతతకు నిలయమైన గుజరాత్ సామాజిక జీవనంపై ఈ విషపు చుక్కల చిలకరింపు చాలదన్నట్లు నరేంద్ర మోడి కొత్త కొత్త కాషాయ ఆలోచనలు చేస్తు న్నాడు. అందులో ముఖ్యమైనది - గౌరవ యాత్ర. గుజరాత్ అల్లర్ల వల్ల ఆ రాష్ట్ర గౌరవం మంట కలిసి పోయిందట; దాన్ని తిరిగి రప్పించడానికి ఆయన రాష్ట్రమంతా రథంలో తిరుగుతాడట. ఈ యాత్ర నిజంగా జరిగితే గుజరాత్‌లో మరొకసారి రక్తపుటేరులు ప్రవహి స్తాయన్నది నిజం. సాక్షాత్తు ప్రధాన మంత్రి వాజ్‌పాయి ఈ యాత్ర పట్ల నిరసన వ్యక్తం చేశాడు. గౌరవ యాత్ర ఏమిటి, ఎవరి గౌరవం రక్షాడానికి మీరీ పర్యటన తలపెట్టారు, ఈ పర్యటనతో మైనార్టీల మీద మళ్లీ దాడులు జరిగితే బాధ్యులు ఎవరు అని ప్రశ్నించాడు వాజ్‌పాయి. కానీ ఉప ప్రధాన మంత్రి అద్వాని మాత్రం దీనికి అనుమతి మంజూరు చేశాడు. ఈలోగా మానవ హక్కుల కమిషన్ జోక్యం చేసుకొని గౌరవ యాత్ర ఉద్దేశ్యాలు ప్రమాదకరంగా కన్పిస్తున్నాయని, దీనిని జరిపితే పరిణామాలు తీవ్రంగా వుంటాయని హెచ్చరిక చేయడంతో విధి లేక విరమించు కున్నారు. కాని ఆప్రక్క రోజే బిజేపి అధికార ప్రతినిధి ఢిల్లీనుంచి ఒక ప్రకటన చేస్తూ గౌరవయాత్ర వాయిదా వేశారేతప్ప, విరమించలేదని ప్రకటించాడు.

రేపు అక్టోబర్ లోపల గుజరాత్ అసెంబ్లీకి ఎన్నికలు జరపక పోతే అల్లర్ల ద్వారా తాను సమీకరించిన హిందుత్వ ఓట్లు చెల్లాచెదరయ్యే ప్రమాదం వుందని నరేంద్రమోడి బిజెపి అగ్ర నాయకత్వానికి సందేశం పంపుతున్నారు. ఎట్టెనా రెండు మూడు నెలల్లోఎన్నికలు జరిపించే యాలన్నది ఆయన పట్టుదల. మైనార్టిలలో విపరీతంగా భయాందోళనలు నెలకొని వున్నాయి కాబట్టి, ఈ సమయంలో వారు అసలు ఓటింగ్‌కు రాకుండా చేయవచ్చు నన్నది ఆయన ప్రతిపాదన.

ఈ మధ్యలో జగన్నాథ రథయాత్ర వచ్చింది. జగన్నాథ దేవాలయం నుంచి సాంప్రదాయకంగా జరిపే యాత్ర సమయంలో మైనార్టీల మీద మరొక సారి తమ ప్రతాపం ప్రదర్శించడానికి హిందు మతోన్మాదులు పథకాలు రచిస్తున్నా రని ఇంటెలిజెన్స్ వర్గాలు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈ పథకాలకు నరేంద్ర మోడి ప్రభుత్వ మద్దతు పూర్తిగా వుందని ఆ నివేదికలు స్పష్టం చేశాయి. ఈ విషయంలో కూడా ప్రధానమంత్రి వాజ్‌పాయి జోక్యం చేసుకుని యాత్రను కుదించవల్సి వచ్చింది. అయితే అప్పటికే దాదాపు లక్ష మంది ముస్లింలు అహ్మదాబాద్ విడిచి వెళ్లి పోయారు - ఏమి జరుగుతుందోననే భయంతో. యాత్ర వెళ్లే మార్గంలో ఒక ముస్లిం కుటుంబం కూడా కన్పించడం లేదు.

మరొక ప్రక్క అల్లర్లు ముగిసి మూడు నెలలు గడుస్తున్నా ముస్లింలు నడిపే దుకాణాలు, పరిశ్రమలు మూతపడే వున్నాయి. ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ మూకలు ముస్లింలకు సంబంధించిన ఏ చిన్న వ్యాపారాన్ని కూడా కొనసాగనివ్వడం లేదు. ముస్లిం వ్యాపార సంస్థలన్నిటికి వారు సామాజిక బహిష్కార శిక్ష విధిం దారు. గుడ్డలు, చెప్పులు కుట్టుకునే వారి దగ్గరకు కూడా ఎవరినీ వెళ్లనివ్వడం లేదు. చిల్లర అంగళ్లలో కూడా హిందువులు వస్తువులు కొనడానికి లేదు. వారి పరిశ్రమలలో హిందువులెవరూ పనిచేయడానికి లేదు. ఆఖరకు వారు నడిపే ఆటో,

జమీన్‌రైతు

టాక్సీలలో ఎక్కాలన్నా ఆర్ఎస్ఎస్ మూకలు ఎక్కడ దాడి చేస్తాయోనని జనం భయపడుతున్నారు.

ఒక మతాన్ని సమాజాన్నుంచి పూర్తిగా వేరు చేసి, ఏరి పారేయడానికి ఇంత బహిరంగంగా, కిరాతకంగా ప్రయత్నాలు జరుగు తుంటే దేశంలోని రాజకీయ పార్టీలు మౌనంగా వుండి పోవడం క్షమించారని నేరం. నరేంద్ర మోడి రాజీనామా సంగతి కూడా మర్చిపోయారు అందరు. కాంగ్రెస్ కాని, కమ్యూనిస్టులు కాని, తెలుగుదేశం వంటి మిత్రపక్షాలు కాని గుజరాత్ విషయాలే మాట్లాడడం లేదు. అక్కడి పరిణామాల పట్ల తతిమా దేశ ప్రజానీకాన్ని జాగృతం చేయడం లేదు.

వాజ్‌పాయి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుండడంతో ఎంత అరిచి ఏమి ప్రయోజనం అన్నట్లు పూరకుండి పోతున్నట్లున్నారు వారు. గుజరాత్ విషయంలో బిజెపి సర్కారు దాలా మొండిగా వ్యవహరిస్తున్నది. ఎవరేమనుకున్నా లెక్కలేనట్లు ప్రవర్తిస్తున్నది. ఎన్డీఏలోని తతిమా పార్టీలు, నేతల అధికార దాహమే వారికా బలాన్ని ఇస్తున్నాయన్నది నిజం. ఎన్డీఏ కూటమి ఏర్పడే రోజు చంద్రబాబు, కరుణానిధి వంటి వారు పెద్ద పెద్ద ప్రకటనలు చేశారు. ఎన్డీఏ అజెండా ఏ కొంచెం తప్పినా వాజ్‌పాయిని గద్దె దించేస్తామని దేశానికి హామీ ఇచ్చారు. కాని ఇప్పుడు ఆ మాటలు నీటి మూటలై పోయాయి. బిజెపి నేతలు పచ్చిగా మతోన్మాద శక్తులను చేరదీస్తున్నా, మైనార్టీల అణిచివేతకు బహిరంగ ప్రయత్నాలు చేస్తున్నా పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇది చాలా ప్రమాదకర ధోరణి. ఈ ప్రమాదం వారికి కాదు - దేశానికి. ఎన్డీఏ భాగస్వాములు సరే - కాంగ్రెస్, కమ్యూనిస్టు వంటి ప్రతిపక్షాలు కూడా గుజరాత్ పరిణామాలను తేలికగా తీసుకోవడం సమంజసమా? వారైనా దేశ వ్యాప్త ఉద్యమం మొదలు పెట్టి, బిజెపిని అదుపులో పెట్టవచ్చు కదా? మైనార్టీలకు రక్షణ కల్పించవల్సిన బాధ్యత వారి మీద లేదా?

***

జమీన్‌రైతు

11.7. 1952

పేజీలు :8 వెల: 0-2-0

నెల్లూరు ముచ్చట్లు

లక్కీ బోర్డు

4తేది సాయంకాలం లక్కీ బోర్డు లోపల తాగి తందనాలాడు చుండిన నూరుల్లా సాహెబ్‌ను అరెస్ట్ చేసి తీసుకపోయ్యారు.

6తేది డిప్యూటీ సూపరింటెండెంటు ఆధ్వర్యాన దాడిచేసి త్రాగినారని, ఛాన్సు గేములో పాల్గొంటున్నారని, ప్రొప్రయిటర్‌తో సహా 7మందిని అరెస్ట్ చేశారు. ఈ దాడి తర్వాత, లక్కీ బోర్డుకు హాజరయ్యే వారి సంఖ్య చాలా వరకు తగ్గినట్టే భావించవచ్చు.

జార్జికి మతిభ్రమణం

ధార్జి తీసుకొన్న మాసం లోపుగా టౌన్‌లో దొంగలకు, రౌడీలకు, త్రాగుబోతులకు, చట్టం ధిక్కరించే వారికి సింహస్వప్నంగా తయారైన టౌన్ సబ్ ఇన్స్‌పెక్టరు జార్జికి 7తేది రాత్రి మతిభ్రమణం కలిగి, తీవ్రమై హాస్పిటల్లో చేర్చబడ్డాడు. టౌన్‌లో అరాజకం కొంత అదుపు కొస్తున్నదని సంతోషిస్తుంటే, భగవంతుడు అది ఓర్వలేక పొంగగట్టుంది.

టౌన్ దొంగతనాలు

9తేది రాత్రి 3గంటల ప్రాంతంలో వెన్నెలకంటి రాఘవయ్య గారి ఇంటిలో, మిద్దె మీద నుండి ఒక దొంగ ప్రవేశించి, మూడు వెండి గిన్నెలు, రాఘవయ్య చొక్కాకు వున్న రోల్డుగోల్డు గుండీలు, చీరలు శాలువగల ఒక పెట్టి - దాదాపు 500 రూపాయలు విలువజేసే సొత్తు తీసుకొని, సందు తలుపు తీసుకొని పోయాడట. ఇంతలో వర్షం వచ్చింది. సందు తలుపు తీసి వుండడం చూచి, దొంగతనం జరిగి వుంటుందని భావించి, చూడగా ఈ వస్తువులు పోయి వుండినవి. సందులో అంతా చూచినా ఎవ్వరూ కనపడలే

50 పైసల నాణెం ఏళ్ల క్రితం

దట. రాఘవయ్య వాళ్లు ఇంటి ముందు మాట్లాడుతున్న సమయంలో సందులో చెట్టు క్రిందనే నక్కి కూర్చొని వుండిన ఆ దొంగ, చుట్టు ప్రక్కల వారు మేలుకొని వుండడం చూసి గుండీలు తప్ప తక్కిన వస్తువులు సందులోనే పారవేసి వెళ్లిపోయాడు.

మున్సిపల్ ఎన్నికలు

జిల్లా బోర్డు కంటె మునిసిపల్ ఎన్నికలు ముందెచ్చ కూర్చున్నవి. ఇందులో కాంగ్రెస్ పక్షం ప్రత్యేకంగా పోటి చేయడమా? లేక కాంగ్రెస్, ఇతర పక్షాలను కూడా కలుపుకొని సమైక్యతగా పోటి చేయడమా? అనే విషయం

కాదు 10వ పేజీలో

జనవాణి

మనరోడ్ల సంగతి ఏంటిసార్?

తడ నుంచి ఇచ్చాపురం వరకు బహుళజాతి కంపెనీలు నిర్మిస్తున్న రోడ్ల గురించి మన మంత్రి చంద్రమోహన్‌రెడ్డి గారు గొప్పలు చెప్పుకోవడం చూస్తే మాబోటి వాళ్లకు జాలివేస్తోంది. దేశంలో రోడ్లను ప్రైవేట్ కంపెనీలకు అమ్మేశారు. ఆ రోడ్లపై నెల్లూరు నుంచి మద్రాసు వరకు ప్రయాణిస్తే టోల్‌గేట్ల రూపంలో కార్లకైతే వంద, లారీలకైతే రెండు వందలు కట్టాలి. రోడ్లు వేయలేని మన అసమర్థ, దివాలాకోరు ప్రభుత్వాలు తమ చేతకాని తనానికి సిగ్గుపడాల్సింది పోయి, ఎవరో వ్యాపారం కోసం రోడ్లు వేసుకొని, ప్రజల జేబులు కొల్లగొట్టే విధానాన్ని తమ గొప్పలుగా చెప్పుకోవడం దారుణం. నాలుగు లైన్ల రోడ్ల గురించి చెప్పుకొనే మంత్రి గారికి చివరగా ఒక్క మనవి. నెల్లూరులో అనాగరిక సంస్కృతికి ప్రతిబింబాలుగా ఉన్న మున్సిపల్ రోడ్లు, మీ నియోజక వర్గ పరిధిలోని నెల్లూరు - గొలగమూడి రోడ్డు దుస్థితి మీకు కనపడలేదా? ఎవరికో పుట్టిన బిడ్డల్లాంటి నాలుగులైన్ల రోడ్లు చూసి మురిసిపోయేబదులు, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని రోడ్ల దుస్థితిని బాగుచేయకుండా, నెల్లూరులో రోడ్లకు మరమ్మత్తులు చేయకుండా చంకలు గుద్దుకోవడం న్యాయమా?

గూడూరు వి.సుధాకర్

నెల్లూరులో ట్రాఫిక్‌ను పట్టించుకోండి

నెల్లూరు టౌన్‌లో ట్రాఫిక్ వ్యవహారం గందరగోళంగా తయారయ్యింది. టౌన్‌బస్సులు, కార్లు, ఆటోలు, స్కూటర్లు, రిక్షాలు అడ్డదిడ్డంగా రోడ్లపై పోతుంటాయి. ఎక్కడంటే అక్కడ ఆగుతాయి. ఇష్టమొచ్చినప్పుడు కదులుతాయి. ఆత్మకూరు బస్టాండ్, కనకమహల్, విఆర్‌సి, కెవిఆర్ పెట్రోల్ బంకు, రామలింగాపురం సెంటర్లలో నెల్లూరులోని ప్రముఖ విద్యా సంస్థల చేత పోలీసులు లక్షలు ఖర్చు పెట్టించి ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయడం లేదు. వృద్ధులు, పిల్లలు రోడ్డు దాటాలంటే సాహసం చేయాల్సి వస్తోంది. ట్రాఫిక్ పోలీసుల్లో నీతి, నిజాయితీ పూర్తిగా కొరవడింది. ఎస్సై మాత్రం అప్పుడప్పుడు ఫైన్ల పేరిట రోడ్లపై నిలబడి దడబడలు సృష్టిస్తుంటారు. టౌన్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మునిసిపాలిటీ, రెవిన్యూ అధికారులతో కలసిచేస్తే కార్యాచరణను రూపొందిస్తే బాగుంటుంది

నెల్లూరు వి.శివరాంసింగ్

కార్యకర్తకు పట్టం

ఏ పార్టీ నమ్ముకొని కష్టపడి నిజాయితీగా శ్రమిస్తే అటువంటి వ్యక్తులకు ఎప్పుడో ఒకసారి అగ్రాసనం ఖాయం. దీనికి ఉదాహరణ నెల్లూరీయుడు వెంకయ్య నాయుడు బిజెపి జాతీయ అధ్యక్షుడు కావడం. వెంకయ్య నాయుడికి ఏ బాధ్యతలు అప్పగించినా, ఇప్పటి వరకు సమర్థవంతంగా నిర్వహించబట్టే ఇంతటి అరుదైన గౌరవం లభించింది. పార్టీకి కష్టకాలంగా వున్న ప్రస్తుత పరిస్థితుల్లో, త్వరలో పది రాష్ట్రాలకు ఎన్నికలు జరగబోతున్న తరుణంలో వెంకయ్య నాయుడు పార్టీ అధ్యక్షునిగా గట్టి శ్రమపడాల్సి వుంటుంది. అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక తొలిసారి జరిపిన నెల్లూరు పర్యటనలోనూ వెంకయ్య నాయుడు జిల్లా పేరు ప్రతిష్టలు పెంచేలా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తానని చెప్పారు. బిజెపి అధ్యక్ష హోదాలో వెంకయ్య నాయుడు మంచి పేరు తెచ్చుకొనేలా పనిచేసి, నెల్లూరీయుల గౌరవం జాతీయ స్థాయిలో పెంపొందించాలని మనసారా కోరుకొంటున్నాను.

కుల్లూరు సాయి కృష్ణప్రసాద్
నెల్లూరు గునుపాటి వేణుగోపాల్

మంచి నిర్ణయం

రాష్ట్రంలో దురాక్రమణకు గురైన దేవాదాయ శాఖ భూములను, ఆదాయం పెద్దగా రాని భూములను గుర్తించి వాటిని అమ్మకానికి పెట్టాలని రాష్ట్ర ప్రభు

కాదు 10వ పేజీలో

పసుపు కుంకుమగా ప్లాట్లు
ఖజానాకు నేతల తూట్లు

మన మున్సిపల్ ప్రభువులకు లంచాల పసుపు కుంకుమలు ఇస్తే ఎటువంటి పనయినా అది నిబంధనలకు విరుద్ధమైనా, ఖజానాను తూట్లు పొడిచేదైనా దర్జాగా చేసుకోవచ్చు. నెల్లూరులో

నాలుగు ప్లాట్లకోసం 60లక్షలకు తర్పణం

స్పిన్నింగ్ మిల్లు స్థలం అమ్మకం దీనికి నిదర్శనం. స్థలానికి సంబంధించిన ప్లాన్ అప్రూవల్ లేకుండా, మునిసిపల్ నో అబ్జక్షన్ సర్టిఫికేట్ పొందకుండానే, టైటిల్ డీడ్ స్వాధీనం చేసుకోకుండానే నెల్లూరు స్పిన్నింగ్ మిల్ స్థలాన్ని ప్లాట్లుగా చేసి అమ్మకానికి పెట్టేశారు. ఈ ప్లాట్లలో డిటిపి ప్లాన్ అప్రూవల్ నిబంధనల్లో పేర్కొన్నట్లు వుండాల్సిన 10శాతం రిజర్వ్ స్థలం, లే అవుట్ ఛార్జి చెల్లింపు, రోడ్ల నిర్మాణం, వీధి లైట్లు వేయడం వంటి ప్రాథమిక సౌకర్యాలేవీ కల్పించలేదు. అన్ని సక్రమంగా చేస్తే మున్సిపాలిటీకి 60లక్షలు స్థల యజమానులు చెల్లించాలి. కాని మునిసిపల్ ఛైర్మన్ తాళ్లపాక అనురాధకు రెండు, ఆమె అనుంగు సహచర కొన్సిలర్లకు చెరొక ప్లాటు ఇస్తామని స్థలం కొన్నవారు ఒప్పందం చేసుకోవడంతో చాటు మాటు అజెండాలో దుష్టత్రయం ఈ అంశానికి చోటు కల్పించారు. ముష్టి మూడు ప్లాట్లు కోసం మున్సిపల్ ఖజానాకు రావాల్సిన 60లక్షలకు మన నేతలు సున్నం కొట్టేశారు. నెల్లూరు

తొరవ 12వ పేజీలో



నెల్లూరు జనశక్తినగర్‌లో ఇళ్లు కాలిపోయిన వారికి సాయంగా వంట పాత్రలు అందిస్తున్న ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి. ప్రక్కన ఐదవ పట్టణ ఎస్‌ఐ జయరాం సుబ్బారెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ అనురాధ వున్నారు.

డొకొస్తున్న డి.కె. హాస్టళ్లు

నెల్లూరులోని దొర్ల కౌసల్యమ్మ మహిళా కళాశాలకు అనుబంధంగా వున్న హాస్టళ్లలో అధ్వాన్నకర పరిస్థితులు నెలకొనివున్నాయి. దీనికి తోడు ఈ హాస్టళ్లలో వుంటున్న విద్యార్థినులు అభద్రతా భావం నడుమ తమ చదువులు కొనసాగిస్తున్నారు. ప్రైవేటు కాలేజీలలో చదివే స్తోమతలేని సామాన్య, మధ్య తరగతికి చెందిన ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థినులు 500మందికిపైగా ఈ హాస్టళ్లలో వుంటున్నారు. హాస్టళ్లలో పాదలు, ముళ్ల కంపలు విపరీతంగా పెరిగిపోయి పట్ట పగలు కూడా పాములు సంచరిస్తున్నాయి. హాస్టల్‌లో వాచ్‌మెన్‌లు, ఆయాలు, తోటమాలీలు కలసి 15 మందికిపైగా వున్నా వీరు హాస్టల్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం లేదు. బాత్ రూముల్లో పాచి పేరుకపోయి దుర్వాసన వెదజల్లు తుంటాయి. వీటిల్లోకి వెళ్తూ పలువురు విద్యార్థినులు జారిపడి రక్తగాయాలు కూడా అయ్యాయి. హాస్టల్ పరిసరాల్లో తగినంత లైటింగ్ లేక పోవడం వల్ల విద్యార్థులు ఆరున్నర దాటితే గది దాటి బయటకు వచ్చి చదువుకొనే పరిస్థితులు లేవు. హాస్టల్‌లో భోజనం కుక్కలు కూడా తినేట్టు లేదు. పనికి ఆహార పథకంలో భాగంగా ఇచ్చిన బియ్యంతో అన్నం వండుతున్నారు. మజ్జిగ ఎప్పుడైనా వేస్తే పురుగులు పైన

భోజనానికి పనికి ఆహార పథకం బియ్యం

తేలుతుంటాయని విద్యార్థినులు చెబుతున్నారు. ట్యాంకులు శుభ్రపరచక పోవడం వల్ల పలువురు విద్యార్థినులు చర్మవ్యాధులతో బాధపడుతున్నారు. ఏడాది క్రితం ఈ హాస్టల్‌కు నీటి సరఫరా అయ్యే ట్యాంకుల్లో ఐదు కోతులు చని పోయినా చాలా రోజులకు గాని సిబ్బంది తెలుసుకోలేదు. ఇప్పుడు కూడా గద్దలు, కాకులు, గబ్బిలాల తాలూకు అవశేషాలు కాలేజి వాటర్ ట్యాంకులో తేలియాడుతుంటాయి. ప్రతి రెండు నెలలకొకపారి ఒక్కొక్క విద్యార్థిని వద్ద నుంచి నీళ్లు, కరెంట్ బిల్లులకని నిర్భంధంగా మూడు వందల రూపాయలు వసూలు చేస్తున్నారు. అప్పుడప్పుడు అపరిచిత వ్యక్తులు హాస్టల్ గోడలు దూకివచ్చి గందరగోళం సృష్టిస్తున్నా వాచ్‌మెన్లు పట్టించు కోవడం లేదు. లెక్చరర్లు సరిగా పాఠాలు చెప్పక పోవడంతో విద్యార్థినులు గైడ్లపై ఆధారపడి చదువుకోవాల్సి వస్తుంది. ఇంటర్ తెలుగు మీడియం విద్యార్థినులకు ఇంగ్లీషు మీడియంలో వైరైటిగా పాఠాలు బోధించడంతో అవి అర్థంకాక వాళ్లు జుట్టు పీక్కొంటున్నారు. జిల్లా కలెక్టర్ తీరిక చేసుకొని డికెడబ్ల్యు హాస్టల్ సందర్శించి అక్కడి పరిస్థితులు మెరుగయ్యేలా చర్యలు తీసుకోవాల్సి వుంది.

ఇది "అఖిలపక్షం" కబ్జా

నెల్లూరులో రాజకీయ భూబకాసురులు సర్కార్ ఖాళీస్థలం కోసం గద్ద కళ్లతో వేటాడుతుంటారు. పార్టీలపరంగా, గొడవలు ఎన్ని వున్నా, భూముల దురాక్రమణలో అందరూ ఒకటే. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్టు రాత్రికి రాత్రే స్థలాలు కొనేసి అమ్మేసి లక్షలు గడిస్తున్నారు. నెల్లూరు మునిసి

50 లక్షల స్థలం బకాసురుల పరం

పాలిటీ చేతకాని తనం వల్ల 50లక్షల విలువ చేసే స్థలం భూబకాసురులు కబ్జా చేశారు. ఈ కబ్జాలో అన్నీ పార్టీల వారికి ప్రాతినిధ్యం వుండడం విశేషం. కోటమిట్టలోని సుబ్రమణ్యస్వామి గుడి సమీపంలోని మునిసిపల్ పాఠశాల ప్రక్కన ఇరవై ఏళ్ల క్రితం మునిసిపాలిటి 12 మరుగుదొడ్లను నిర్మించింది. అయితే ఇవి నిరుపయోగమయ్యాయి. వంద అంకణాల విస్తీర్ణంలో వుండే ఈ మునిసిపల్ స్థలం చుట్టూ కాలక్రమేణ పెద్ద పెద్ద భవనాలు వెలిశాయి. భవన నిర్మాతలు కొద్ది మేర మునిసిపల్ స్థలాన్ని దురాక్రమించి సంతోషపడితే సిపిఎం కొన్సిలర్ చంద్రా రెడ్డి అనుచరులు, మాజీ వైస్‌ఛైర్మన్ వేలూరి దశరథరామయ్య మనుషులు మరుగుదొడ్లను పగులగొట్టిసి చదును చేసి తాత్కాలికంగా కొన్ని గుడిసెలు వేసుకొన్నారు. ఈ విషయం మునిసిపల్ అధికారులకు కొంత మంది ఫిర్యాదు చేయగా బుల్‌డోజర్ పెట్టి ఈ గుడిసెలను నేలమట్టం చేసిన అధికారులు స్థలాన్ని కాపాడుకొనే ఏర్పాట్లేవీ చేయలేదు. దీంతో పదిహేను రోజుల క్రితం మళ్లీ వంద అంకణాల స్థలాన్ని సిపిఎం, తెలుగుదేశం, బిజెపి నేతలు సమంగా పంచుకొని ఈ ప్రాంత మునిసిపల్ సర్వేయర్, బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్‌కు ముడు

తొరవ 11వ పేజీలో

అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ జోరు

గ్యాస్ సిలిండర్ల అమ్మకం ద్వారా వచ్చే కమీషన్, బ్లాక్‌లో అమ్మకం ద్వారా వచ్చే అదనపు లాభం చాలని కొందరు గ్యాస్ ఏజన్సీల నిర్వాహకులు మినీ గ్యాస్ సిలిండర్ల ఫిల్లింగ్ పాయింట్లు స్వంతంగా నడుపుతున్నారు. వీటికి ప్రభుత్వ అనుమతి లేదు. కనీస జాగ్రత్తలు పాటించకుండా చేస్తున్న ఈ ఫిల్లింగ్ వ్యవహారాన్ని ఏదైనా ప్రమాదం జరిగితేకాని అధికారులు పట్టించుకోనేట్టు లేరు. నెల్లూరులో మినీ గ్యాస్ సిలిండర్లను ఎక్కువగా బంగారు వ్యాపారస్తులు వినియోగిస్తున్నారు. గతంలో బంగారు వస్తువుల తయారీదారులు కుంపటి, బొగ్గులు వినియోగించేవారు. ప్రస్తుతం పనిలో వేగం కోసం మినీ గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారు. చిన్నబజారులోని గిడ్డంగి వీధి, కొరడావీధి, పెరిస్వామివీధి, కామాటి వీధి, మండపాలవీధుల్లో మూడువేల మందికి పైగా బంగారు వ్యాపారస్తులు మినీ గ్యాస్ సిలిండర్లను వాడుతున్నారు. ఈ ప్రాంతంలోని కొన్ని గ్యాస్ ఏజన్సీల నిర్వాహకులు చిన్న షాపులు పెట్టుకొని 14 1/2కిలోల సిలిండర్లను నాలుగు మినీ సిలిండర్లు చేస్తూ, ఒక్కొక్క సిలిండర్‌ను 125 రూపాయల చొప్పున అమ్మి లాభపడుతున్నారు. నెల క్రిందట చిన్నబజారులోని ఈ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రంలో ఫిల్లింగ్ చేసే సమయంలో గ్యాస్ లీక్ అయ్యి నరసింహులు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. దీపం పథకం క్రింద మంజూరైన కొన్ని సిలిండర్లను స్వాధీనం చేసుకొన్న గ్యాస్ ఏజన్సీల వారు ఈ అక్రమ వ్యాపారాన్ని ఇళ్ల మధ్య కొనసాగిస్తుండడం వల్ల

పట్టించుకొనే వారు లేరు

భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగితే పెద్ద నష్టం జరిగే అవకాశం వుంది. పౌరసరఫరాల శాఖాధికారులు, అగ్నిమాపక శాఖాధికారులు ఆకస్మిక దాడులు చేసి ఈ అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ మాయించాల్సి వుంది.

ప్రాథమిక వైద్యశాలల పనితీరుపై సమీక్ష

జిల్లాలో మౌలిక సదుపాయాలున్న అన్నీ ప్రాథమిక వైద్యశాలల్లో ఇక నుంచి కాన్పులు చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనంతరాము వైద్య శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో ప్రాథమిక వైద్యశాలల పని తీరును సంబంధిత వైద్య శాఖాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక వైద్యశాలల పరిధిల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే బాధ్యతలు వైద్యాధికారులు చేపట్టాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిదినం ఓపికి హాజరయ్యాకే డాక్టర్లు క్యాంపులకు వెళ్లాలన్నారు. వైద్య కేంద్రంలో పారిశుధ్యం మెరుగు పర్చడంతో పాటు మందుల స్టాక్, పంపిణీ ఇతర రిజిష్టర్లు నక్రమంగా ఎప్పటికప్పుడు పూర్తి వివరాలతో వుంటే విధంగా చూడాలన్నారు. జిల్లాలో 24గంటల పాటు నడిచే ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు డాక్టర్లు సహకరించాలన్నారు. ఈ సమావేశంలోనే కలెక్టర్ జిల్లాలోని అర్బన్ హెల్త్ సెంటర్ల పని తీరును కూడా సమీక్షించారు.

నెల్లూరు ప్రజకు కరెంట్ వాతలు

వేళాపాళా లేని విద్యుత్ కోతతో నెల్లూరులో ప్రజలు కష్టాల కొలిమిలో కాలం వెళ్లదీస్తున్నారు. ఆరు నెలల క్రితం పెంచిన విద్యుత్ ఛార్జీలకు తోడు, విద్యుత్ అదనపు లోడ్ క్రమబద్ధీకరణ పేరిట ప్రత్యేక డిపాజిట్ పేరుతో మళ్లీ

నెల్లూరుసంగతులు

వినియోగదారులకు దోపిడీ చేయను సిద్ధమవుతున్న ట్రాన్స్‌కో, ప్రజలకు కోత లేకుండా విద్యుత్ అందించలేక పోతోంది. 6తేదీ నుంచి విధిస్తున్న వేళాపాళాలేని కోతకు నెల్లూరు టౌన్ ప్రజలల్లాడి పోతున్నారు. శని, ఆది, సోమ వారాల్లో ఉదయం 7 గంటల నుంచి 9గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 10గంటల వరకు విధించిన విద్యుత్ కోత వేళలు మంగళవారం మళ్లీ మారిపోయాయి. మంగళవారం రాత్రి 8గంటల నుంచి పదిగంటల వరకు కోత విధించారు. బుధవారం ఉదయం 7గంటల నుంచి 12గంటల మధ్య కనీసం ఏడెనిమిది సార్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం కల్గింది. రాత్రి వేళలో కరుణించారనుకొంటే గురువారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల వరకు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. కోతలో అప్రకటిత వేళలు కొనసాగుతుండడంతో ప్రజలల్లాడిపోతున్నారు. పగటి పూట కోతకు ఎండతోడై గాలి తోలక పోవడం వల్ల, రాత్రి పూట కోతకు దోమల మోతతోడై ప్రజలు ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారు.

తొరవ 11వ పేజీలో

లక్షల్లో క్రికెట్ బెట్టింగ్

ఆత్మకూరులో జూదం చోద్యం

ఆత్మకూరులో క్రికెట్ జూదం మూడు వికెట్లు, ముప్పై రన్‌లుగా జరుగుతోంది. ఇండియా, శ్రీలంక, ఇంగ్లండ్ దేశాల మధ్య జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లపై ఆత్మకూరులో ప్రతి దినం నాలుగు లక్షల రూపాయల మేర బెట్టింగ్ జరుగుతోంది. యువకులు ఎక్కువ మంది ఈ బెట్టింగుల్లో పాల్గొంటున్నారు. టివిలో క్రికెట్ మ్యాచ్ ప్రారంభమైన వెంటనే ఆత్మకూరు బజారులో సందడి మొదలవుతుంది. నూటికి నెలకు పది రూపాయల వంతున వడ్డీకి తెచ్చి యువకులు వేలు లక్షల్లో జూదం ఆడుతున్నారు. ఈ బెట్టింగుల్లో తాము గెలుస్తుందనుకొన్న జట్టు గెలవక పోవడంతో అప్పుల పాలైపోతున్నారు. ఆత్మకూరులో గత ఏడాది ఈ బెట్టింగుల జట్టు మొదలైనా ఆత్మకూరు డిఎస్పీగా కృష్ణంరాజు పనిచేసిన రోజుల్లో బెట్టింగ్ జరిగే సెంటర్లపై దాడులు నిర్వహించడంతో ఈ వ్యవహారం సద్దు మణిగింది. ఆయన రిపైర్ కావడంతో వ్యవహారం మళ్లీ మొదటికొచ్చింది. ఈ బెట్టింగుల మోజులో ఆత్మకూరులో పలు కుటుంబాలు చితికి పోతున్నాయి. పోలీసులు ఈ బెట్టింగుల వ్యవహారాన్ని అరికట్టి చర్యలు తీసుకోవాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

పల్లెల్లో విద్యుత్ నరకం

ఆత్మకూరులో వేళాపాళ లేకుండా విధిస్తున్న విద్యుత్ కోతకు ప్రజలల్లాడిపోతున్నారు. ఆత్మకూరు టౌన్‌లో రోజుకు పది గంటలు, చుట్టు ప్రక్కల పల్లెల్లో పదహారు గంటల పాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. కడప జిల్లా ముద్దనూరు థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి సరిగ్గా విద్యుత్ సరఫరా కాకపోవడం వల్ల కోత తప్పడం లేదని విద్యుత్ శాఖాధికారులు చెబుతున్నారు. విద్యుత్ కోత కారణంగా అవస్థలు పడుతున్నారు. లోటల్టేజి వల్ల మోటార్లు కాలిపోతుండడంతో లబోదిబోమంటున్నారు.

జిల్లావార్తలు

ఆత్మకూరులో ఐదారు రోజులకు ఒకసారి గాని పంచాయతీ కొళాయిల్లో నీరు రావడం లేదు. ఆత్మకూరులో ఉదయం 8 గంటల నుండి 2.30వరకు, సాయంత్రం 5గంటల నుండి 7గంటల వరకు, రాత్రి 9గంటల నుండి 11గంటల వరకు, వేకువ జామున 4గంటల నుంచి ఆరు గంటల వరకు విధిస్తున్న కోతకు ప్రజలల్లాడిపోతున్నారు. విద్యుత్ కోత వల్ల మెట్టపైర్లు వేసుకొన్న రైతులు నానా

నిరుపయోగమౌతున్న నీటి పథకాలు

వెంగటగిరి నియోజకవర్గంలోని ముప్పాతిక గ్రామాలలో మంచినీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చింది. పాలకులు, అధికారులు మాటలు తప్ప ప్రజల దప్పిక తీర్చేందుకు చేసిన కృషి నాస్తి. వెంకటగిరి నియోజక వర్గంలో గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన చింతా మోహన్, రాజ్యసభ సభ్యుడు సర్వారాయ చౌదరి ఇచ్చిన నిధులతో 67 బోర్లకు మోటార్లు బిగించి, నేరుగా నీటిని ఇచ్చే మినీ నీటి పథకాలు దాదాపు 25లక్షలు వెచ్చించి నిర్మించారు. ప్రస్తుతం వీటిలో సగానికి పైగా పథకాలు పనిచేయటం లేదు. బోర్లకున్న మోటార్లు కూడా గల్లంతయ్యాయి. ఈ మోటార్లు గ్రామ పంచాయితీల వద్ద ఉన్నాయా? ఆర్‌డబ్ల్యుఎస్ అధికారుల వద్ద ఉన్నాయా అనేది ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొని వుంది. వెంకటగిరి నియోజక వర్గంలోని నీటిలో ఫ్లోరోసిన్

తొరవ 8వ పేజీలో

గొడ్డుపై హత్యా యత్నం

జడ్పీటిసి సభ్యుడు, రావుల అంకయ్య గొడ్డుపై పొదలకూరు మండలంలోని ఆయన స్వగ్రామమైన బ్రాహ్మణపల్లిలో శనివారం హత్యాప్రయత్నం జరిగింది. గొడ్డు అప్రమత్తంగా వ్యవహరించి పక్కకు తప్పుకోవడంతో ప్రమాదం నుంచి బయట పడ్డాడు. పొదలకూరు పోలీసులకు అందిన ఫిర్యాదులో గొడ్డు కుటుంబానికి చెందిన పొలంలో కాపలాదారు మల్లికార్జున్ చెప్పిన వివరాలిలా ఉన్నాయి. గొడ్డు కుమారుడు రవీంద్రకు చెందిన నిమ్మ, పొగు తోటలోకి శనివారం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ప్రవేశించి అక్రమంగా పొగు చెట్లను నరికారు. యిది గమనించిన కాపలాదారు వెంటనే గొడ్డుకు సమాచార మందించాడు. దీంతో అనుచరులతో కలసి తోటకు వెళ్లిన అంకయ్య గొడ్డుపై ఆర్.అవయ్య అనేవ్యక్తి రాటు తుపాకితో కాల్చాడు. గొడ్డు వెంటనే పక్కకు తప్పుకోవడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. తోటలోని మూడు పొగుచెట్లను నరికి వేశారని, నిందితుడు అవయ్య తోపాటు మరో పదిమంది ఈ దాడిలో పాల్గొన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

వృద్ధుడు చేసిన దురాగతం?

వెంకటగిరి టౌన్ రాణి పేటలో 3వ తేది చెంచయ్య(70)అనే వృద్ధుడు ఎనిమిది సంవత్సరాల బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి, అత్యాచార యత్నం చేయబోయాడు. పాఠశాల నుంచి మంచి నీళ్ల త్రాగడానికి వచ్చిన బాలికకు వృద్ధుడు చాక్లెట్ చూపి, ఆశపెట్టి అత్యాచారం చేయబోయాడు. ముసలి కామకుడ్ని సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు.



కోవూరు షుగర్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ నిరసిస్తూ కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో కార్మికులకు మద్దతుగా శిబిరంలో కూర్చొన్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, చిట్టేటి రమణారెడ్డి, దేవకుమార్, సి.వి.శేషారెడ్డి తదితరులున్నారు.

ఎస్సైగారు తాగారు! పారా హుషార్!!

బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఒక ఎస్ఐ, ఎఎస్ఐలు వళ్లు తెలియకుండా తాగి, మద్యం మత్తులో ప్రజలపై విరుచుకపడి నానా హంగామా సృష్టించి పోలీసుల పరువు తీశారు. చేజర్లలో ఎస్ఐగా పనిచేస్తున్న దిలీప్‌కుమార్‌ను నెల్లూరు ఆరవ పట్టణ పోలీసు స్టేషన్‌కు బదలీ చేసినా, ఆదాయం బాగుండే వన్‌టౌన్ స్టేషన్‌కు రావాలని పైరవీలు చేసుకొంటూ అక్కడ నుంచి రిలీవ్ కాని విషయం అందరికీ తెలిసిందే. అటువంటి ఈ ఎస్ఐను కలువాయి ఇన్‌ఛార్జ్‌గా కూడా నియమించారు. 6తేది బాధ్యతలు తీసుకోను ఎఎస్ఐతో సహా కలువాయి బయలుదేరిన దిలీప్‌కుమార్‌కు ఇక్కడి బిజెపి నాయకుడొకరు తెలుగు గంగ అతిథి గృహంలో మందు పార్టీ ఇచ్చారు. పీకలదాకా మద్యం సేవించిన ఎస్ఐ, ఎఎస్ఐ తూగుతూ, జోగుతూ స్టేషన్‌కు చేరారు. మధ్యలో ఒక ఆటో డ్రైవర్‌ను లైసెన్స్ చూపించమని అడగ్గా, లైసెన్స్ చూపించినా అతన్ని స్టేషన్‌కు ఆటో తీసుకొచ్చి పెట్టమన్నారు. సినిమా థియేటర్ ప్రచారపు రిక్షాను పాటలు వేస్తున్నారంటూ స్టేషన్‌లో పెట్టారు. రోడ్డుపై తోపుడు బండ్ల వ్యాపారం చేస్తున్న వారినంతా స్టేషన్‌కు తీసుకెళ్లారు. కలువాయమ్మ దేవాలయం వద్ద కొత్త బుల్లెట్ బైక్‌కు పూజ చేయిస్తున్న వెంగళరెడ్డి అనే యువకుడ్ని లైసెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు అడిగి, వాటిని చూపించినా అతని బండిని సైతం స్టేషన్‌కు తీసుకెళ్లిపోయారు. స్టేషన్ ఎదురుగా చెప్పుల షాపు నడిపే పార్థసారథిరెడ్డి తన మిత్రుడ్ని పోలీసులు బైక్‌తో సహా తీసుకరావడం చూసి పరామర్శించను స్టేషన్‌కు వెళ్లాడు. అంతే దిలీప్‌కుమార్ పార్థసారథి రెడ్డిపై చేయి చేసుకొన్నారు. ఈ వ్యవహారం చూసి స్టేషన్ ముందు గుమిగూడిన ప్రజలను, వ్యాపారస్తులను పత్రికల్లో రాయలేని భాషలో తిట్టారు. ఈ ప్రాంతంలో వ్యాపారం చేసుకొనే వారి షాపుల్లో గంజాయి పొట్లాలు వున్నాయని కేసులు పెడతానని, నక్సలైట్లుగా నమోదు చేసి కేసుల్లో ఇరికిస్తానని బిగ్గరగా అరచి మీసాలు తిప్పి, తొడ తట్టాడట ఎస్ఐ దిలీప్.

ఎస్ఐ, ఎఎస్ఐల వింత వైఖరికి షాక్ అయిన గ్రామ ప్రజలు స్టేషన్ ముందు ధర్నాకు దిగారు. విషయం తెలిసి ఇక్కడకు వచ్చిన పొదలకూరు సిఐ ఎమ్మో సుబ్బారెడ్డి ప్రజలను సముదాయించను ప్రయత్నించినా వీలు కాలేదు. ఎస్ఐ, ఎఎస్ఐలను సస్పెండ్ చేయాలని ప్రజలు హఠం పట్టారు.

కలువాయిలో సలీసయిన పోలీసు

వాస్తవ విషయాలు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని సిఐ హామీ ఇవ్వడంతో ప్రజలు రాత్రి 12గంటల ప్రాంతంలో ధర్నా ఆపారు. ఈ సంఘటనపై తన విచారణ నివేదికను సిఐ, ఎస్పీకి సమర్పించారు. ఆయన దిలీప్‌కుమార్‌ను తన వద్దకు పిలిపించి మందలించి పంపేశారట. ప్రజలను అకారణంగా అసభ్యంగా దూషించిన ఎస్ఐ, ఎఎస్ఐలపై చర్య తీసుకోకుంటే మళ్లీ నిరసన కార్యక్రమం చేపడతామంటున్నారు కలువాయి ప్రజలు.

మార్లగుంటలో భూవివాదం

ఇరవై ఏళ్ల కిందట నిజెఎఫ్ఎస్ పథకం కింద మంజూరైన భూముల కోసం దళితులు, రైతుల మధ్య భూవివాదం నడుస్తోంది. డక్కిలి మండలం మార్లగుంట దళితులకు ఎస్సీ, ఎస్టీ, బిసిలకు, నిజెఎఫ్ఎస్ పథకం కింద 1978లో భూములను మంజూరు చేశారు. 25మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 75సెంట్ల వంతున భూమిని కేటాయించారు. భూముల అభివృద్ధికి ఎస్సీ కార్పొరేషన్ నుంచి నిధులను పొందటంలో అవగాహన లేక దళితులు విఫలమయ్యారు. కొంతమంది లబ్ధిదారులు చెరువు నీళ్లతో తమ భూములను సాగు చేసుకుంటున్నారు. మరి కొంతమంది రైతుల వద్ద అవసరాలకు అప్పుచేసి వీరికి కేటాయించిన భూములను రైతులకు అప్పు కింద అప్పగించారు. భూమి లేని దళితులు జీవనం కరువై తీసుకున్న అప్పులు తిరిగి ఇచ్చేస్తాం; రైతుల నుంచి మా భూములను మాకు అప్పగించాలనిగత జన్మభూమి గ్రామసభలో అధికారులను పట్టుబట్టారు. తమకు పొలాలను విక్రయించారని తాము సాగుచేసుకుంటున్నామని రైతులు అంటున్నారు. కానీ దీంతో ఇరు వర్గాల మధ్య రోజూ వాదనలు ఎక్కువవుతున్నాయి. ఈ సమస్య పట్ల దళితులు ఇటీవల వెలికల్లు వచ్చిన కలెక్టర్ అనంతరామును కలసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సమస్య పట్ల ఇక్కడి అధికారులు శ్రద్ధ చూపకపోవటం వల్లే పరిష్కారంలో జాప్యం జరుగుతూంది. ఉద్రిక్త పరిస్థితులు నెలకొనక ముందే అధికార్లు స్పందించి భూసమస్యను పరిష్కరించాల్సి ఉంది.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకై పొదలకూరు మండలంలో మండల స్థాయి అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి కృషి చేస్తున్నట్లు ఎమ్డీవో వెంకట

తొరవ 8వ పేజీలో

స్థాపన: 1993 విజయానికి సోపానం
సిద్ధార్థ అకాడమి
Ph: 339841, 329746(R)
ఆంధ్రా బ్యాంకు భవనం
స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు-2
ఉత్తమ ఫలితాలకు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభా అవార్డులకు (1999లో 3 అవార్డులు, 2001లో 3 అవార్డులు) రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ విద్యాసంస్థ అవార్డులకు (2000లో 1 అవార్డు, 2001లో 4 అవార్డులు) ప్రఖ్యాతిగాంచిన సంస్థ.
నిర్వహించు కోర్సులు
ఇంటర్: MPC (EM&TM) ఎంసెట్ ఓరియంటెడ్
MEC, CEC (EM&TM)
B.Com జనరల్ & కంప్యూటర్స్ EM&TM
కంప్యూటర్ డిప్లొమో కోర్సు
ప్రత్యేకతలు
నిష్ణాతులైన లెక్చరర్లు, అత్యుత్తమ బోధన, రోజువారీ టెస్టులు, వ్యక్తిగత శ్రద్ధ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, కంప్యూటర్ ల్యాబ్స్ బాలికలకు వ్యాన్ సౌకర్యం.
మరియు అంచలకే కంప్యూటర్ ఫండమెంటల్స్‌లో ఉచిత శిక్షణ
ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్: M. మాధవరావు MA, LLB. (రిటైర్డ్ ప్రిన్సిపాల్, సర్వోదయ కాలేజ్)

నెల్లూరు వుబ్బరిస్తోంది

ఇద్దరు మంత్రులు రాక

రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖా మంత్రి కడియం శ్రీహరి, చిన్న తరహా నీటి పారుదల శాఖా మంత్రి కె.ఇ. ప్రభాకర్ రేపు (12తేది) నెల్లూరు వస్తున్నారు. తెలుగు గంగ బ్రాంచి కాల్వల పరిశీలన, కండలేరు డ్యామ్ సందర్శన, తెలుగుగంగ, సోమశిల అధికారులతో సమీక్షా సమావేశం జరిపి రాత్రికి చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి హైదరాబాద్ వెళ్తారు.

అదనపు విద్యుత్ లోడంటూ డిపాజిట్లు

ట్రాన్స్‌కో రకరకాల విద్యుత్ ఛార్జీల పేరిట ప్రజలను దోచుకుంటున్నా ఆ శాఖకు తృప్తి కల్గడంలేదు. మళ్లీ స్వచ్ఛంద విద్యుత్ అదనపు లోడ్ క్రమ బద్ధీకరణకు ప్రత్యేక డిపాజిట్ కట్టాలని చెబుతూంది. ఈ మొత్తాలను ఆగస్టు 9తేది లోగా కట్టియాలని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఎపి లిమిటెడ్, తిరుపతి ఛైర్మన్ కె. రంగనాధం కోరుతున్నారు. ఈ పథకం ద్వారా వినియోగదారులు తాము ఎంత లోడ్‌ను ప్రస్తుతం వినియోగిస్తున్నారో స్వచ్ఛందంగా ప్రకటించాలి. కంపెనీ అధికారుల అనుమతిని మించి వాడుతున్న లోడ్‌ను క్రమబద్ధీకరించు కోవడానికి కిలోవాట్‌కు గృహ విద్యుత్ వినియోగదారులైతే 500 రూపాయలు, వాణిజ్య వినియోగదారులైతే వెయ్యి రూపాయలు చెల్లించాలంటున్నారు. ఈ పథకాన్ని మే 9తేది ప్రకటించామని వినియోగదారులు ప్రత్యేక దరఖాస్తులేమీ లేకుండా తెల్లకాగితంపై వినియోగిస్తున్నలోడ్, సర్వీస్‌నెంబరు, పేరు, అడ్రస్ వ్రాస్తే సరిపోతుందంటున్నారు. డిపాజిట్ మొత్తాల డిడిలను డివిజినల్ ఇంజనీర్ (ఆపరేషన్) పేరు మీద తీసి సమీప విద్యుత్ కార్యాలయంలో అందజేయమంటున్నారు. లోడ్‌ను బట్టి డిపాజిట్ కట్టకుంటే తమ తనిఖీల్లో రెట్టింపు డిపాజిట్ కట్టిస్తామంటున్నారు.

ఈ మధ్య నెల్లూరులో జరిగిన ఒక సభలో సమాచార మంత్రి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్ట్ నెల నుంచి నాణ్యమైన కరెంటు అందజేస్తామన్నారు. ఇప్పుడిస్తున్న కరెంట్ ఏ తరహాలోదో, ఈ డిపాజిట్ల దోపిడీ ఎమిటో, వివిధ రాష్ట్రాల విద్యుత్ సరఫరాల విషయమై అధ్యయనం చేసిన బృంద సభ్యుడైన మంత్రిగారే చెప్పాలి. కరంట్ కనెక్షన్లు పీకిపారేసి ప్రజలు కిరోసిన్ బుడ్లు పెట్టుకొనే వరకు విద్యుత్ ఛార్జీలు పెరగడం ఆగేటట్లు లేదు.

దేవుడమ్మకు బెయిల్

మంత్ర తంత్రాలు, మాయ మాటలు, క్షుద్ర పూజలతో ప్రజలను మోసగించి లంకె బిందెలు తీస్తానని లక్షా 25వేల రూపాయలను ఓ అమాయక భక్తుడి వద్ద నుంచి దోచుకున్న `దేవుడమ్మ'ను సైతం పోలీసులు సకాలంలో ఎక్కడ దాగుందో తెలుసుకొని అరెస్ట్ చేయలేక పోయారు. దీంతో ఆమె బాగా ఖర్చుపెట్టి కోర్టు ద్వారా యాంటిసిపేటరీ బెయిల్ తెచ్చుకొంది. మూడు వారాల క్రితం తమ ఇంట్లో లంకె బిందెలు తీస్తానని లక్షా 25వేల రూపాయలు తీసుకొని మోసగించిందని నెల్లూరు ఎన్టీఆర్ నగర్‌కు చెందిన సంజీవయ్య దంపతులు ఆరవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరమ సోంబేరులైన ఈ స్టేషన్ పోలీసులు ఈ వ్యవహారాన్ని అసలు పట్టించుకోలేదు. గూడూరు పోలీసులు కాస్త తీరికచేసుకొని అరెస్ట్ చేయను దేవుడమ్మ ఇంటికి వెళ్లగా, హ్యాండ్ బ్యాగ్ లోంచి బెయిల్ కాగితం తీసి చూపించిందట. దీంతో వెళ్లిన పోలీసులు తమ టోపీలు తీసి దేవుడమ్మకు దండంపెట్టి, లాఠీలు తూపుకుంటూ వెనుదిరిగి వచ్చారట. జిల్లాలో వేలమంది పోలీసులు, వారికి సూచనలిచ్చే ఫైఅధికారులున్నారు. చీటింగ్ చేస్తున్న ఓ మోసగత్తె ఎక్కడుందో తెలుసుకొని, పట్టుకోలేని వీరినేమనాలో అర్థం కావడంలేదు.

రోడ్డు ప్రమాదం - కోమాలోకి డాక్టర్

నెల్లూరు పెద్దాసుపత్రిలోని బ్లడ్ బ్యాంకు డాక్టర్ సిద్ధార్థ మంగళవారం డ్యూటి ముగించుకొని ఇంటికి స్కూటర్‌పై తిరిగివస్తుండగా, రోడ్డుపై వెళ్తుండిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తలకు బలమైన గాయం తగలడంతో డాక్టర్ కోమాలోకి వెళ్లిపోయారు. డాక్టర్ సిద్ధార్థ, మాజీ ఎమ్మెల్యే స్వర్ణా వేమయ్య అల్లుడు. డాక్టర్‌ను ఢీకొట్టిన వాహనం ఆచూకీ ఇంతవరకు తెలియరాలేదు.

పేరు నక్సలైట్లది - దోపిడీ పోలీసులది!

గురు, శుక్రవారాల్లో నక్సల్స్ బంద్‌కు పిలుపు నివ్వడంతో బుధవారం రాత్రి పోలీసులు రోడ్లపై వెళ్తున్న వాహనాలను ఆపి విస్తృతంగా తనిఖీ చేశారు. పనిలో పనిగా ప్రజలను భయపెట్టి వారి జేబుల్లో మొత్తాలు లాక్కొని దోపిడీ దొంగలను గుర్తుకు తెచ్చారు. నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్‌లో రాత్రి రెండు గంటల సమయంలో ఓ జీపు పెట్టుకొని నిలబడ్డ ఎఎస్ఐ, నలుగురు కానిస్టేబుళ్లు వచ్చే పోయే వాహనాలన్నింటిని ఆపారు.లైసెన్సులు ముందు అడిగారు. అవి చూపిస్తే లైటుకు నల్లరంగు వేయలేదే... బ్రేకు పడుతుందా... అంత స్పీడు వెళ్తున్నావే... ఎక్కడనుంచి వస్తున్నావ్.... ఈ సమయంలో ఎందుకు తిరుగుతున్నావ్, వంటి కుశల ప్రశ్నలతో పాటు జేబులో ఎంతవుంది... బయటకుతీయ్... రెండు వందల రూపాయల కు తక్కువ వుంటే మొత్తం తీసుకొని బండ బూతులు తిట్టి వదలి పెట్టే కార్యక్రమం చేపట్టారు. రాత్రిపూట రోడ్లపై తిరిగే మొబైల్ పార్టీలో పరమ దౌర్భాగ్యులను ఏరి మరీ డ్యూటి వేస్తున్నట్లుంది. రెండు, మూడు వారాల క్రితం ట్రంకురోడ్డులోని శివప్రియ హోటల్ వద్ద రెండు గంటల ప్రాంతంలో ఒక ఆటో బోల్తా కొట్టింది. ఆటోలో వున్న వ్యక్తులు చేసిన హాహాకారాలకు లాడ్జీలో వున్న వ్యక్తులు, ప్రక్కలున్న వారు వచ్చి బోల్తాపడిన ఆటోను లేపి ఐదుగురి ప్రాణాలు కాపాడారు. ఇంతలో అటువైపున వెళ్తుండిన మొబైల్ పార్టీలోని మిసాలు లేని ఎస్ఐ ఒకరు దిగి, విషయం తెలుసుకోకుండా ప్రాణదాతలపై లాఠీ ఎత్తాడు. మెదడు పని చేసేవాళ్లను, మానవత్వం వుండేవాళ్లను నైట్ పెట్రోలింగ్ డ్యూటీలకు వేయండి ఎస్పీసార్!



పదవీ విరమణ చేసిన నిఘాయితీ అధికారి, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరావును సత్కరిస్తున్న కలెక్టర్ అనంతరాము.

ఎయిర్ టెల్ కంపెనీకి ఫోరం వడ్డింపు

తీసుకున్న సెల్ ఫోన్‌కు సక్రమంగా బిల్లు చెల్లిస్తున్నా అనవసరంగా మూడుసార్లు కనెక్షన్ కట్‌చేసి వినియోగదారుడ్ని ఇబ్బంది పెట్టినందుకుగాను ఎయిర్ టెల్ కంపెనీకి జిల్లా వినియోగదారుల ఫోరం ఐదు వేల పరిహారం చెల్లించమని తీర్పు నిచ్చింది. సెల్‌ఫోన్ వినియోగదారుడు రొటేరియన్ ఒమ్మిన సుబ్రహ్మణ్యం జరిగిన అసౌకర్యం గూర్చి ప్రశ్నిస్తే, కంప్యూటర్ పొరపాటు అనే రొటీన్ సమాధానం చెప్పారట. సుబ్రహ్మణ్యంగారు గమ్మునుంటారా? ఫోరంలో ఫిర్యాదు చేసి ఐదువేల పరిహారం, వెయ్యి రూపాయలు లాయర్ ఫీజు కూడా ఎయిర్ టెల్ కంపెనీ నుంచి పొందారు. సో.... సెల్ ఫోన్ వినియోగదారులు తమకు అసౌకర్యం కల్గితే ఫోరంకు వెళ్లమంటున్నారు ఎమ్మిన వారు.

రెడ్‌క్రాస్ చేయూత

నెల్లూరు జనశక్తి నగర్‌లో అగ్ని ప్రమాద బాధిత పదహారు కుటుంబాల వారిని నెల్లూరు రెడ్ క్రాస్ బృందం తమ వంతుగా ఆదుకొంది. ఒక్కొక్క కుటుంబానికి 500రూపాయలు ఆర్థిక సహాయం, మంచి బట్టలు, వంట సామాగ్రి స్వయంగా వెళ్లి అందించింది. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి డాక్టర్ ఎవి. సుబ్రహ్మణ్యం, సంస్థలో ముఖ్య సభ్యులు రవీంద్ర, కమల్ కుమార్, ధనుంజయ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విరాట పర్వ సప్తాహం

బాలాజీ నగర్ లోని బిసికెసి కళ్యాణ మండపం ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలోని గీతామందిరంలో 1తేదినుంచి 7తేది వరకు సాయంత్రాల పూట వేద సంస్కృత పాఠశాల తెలుగు లెక్చరర్ గిరిజాలక్ష్మి విరాట పర్వంపై సాహిత్య పన్యాసం చేశారు. మహాకవి తిక్కన సోమయాజి తెనిగించిన విరాట పర్వం ప్రాధాన్యత, కీచకవధ, ఉత్తర గోగ్రహణం, ఉత్తరాభిమన్యుల కళ్యాణ ఘట్టాలను కన్నులకు కట్టినట్లు వివరించారు. వక్తను చివరిరోజు కళ్యాణ మండపం అధినేత ముక్కా సత్య నారాయణ సత్కరించారు. కార్యక్రమానికి బివి నరసింహం వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

నేతాజి పైలెట్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నెల్లూరు విజయ మహల్ గేటువద్ద గల శ్రీ నేతాజి పైలెట్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి నృత్య ప్రదర్శన పోటీల్లో బహుమతులు గెల్చుకున్నారు. డ్యాన్స్ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ 7తేది రోటరీ ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా డ్యాన్స్ పోటీలలో స్కూల్ విద్యార్థులు ఆశ్రిత, డ్యూమెట్, హర్షవర్ధన్ విజేతలుగా నిలిచారు.

తరువాయి 7 పేజీలో

అంగడి మార్చబడినది



47సంవత్సరములుమీసేవలో
GLOBE WATCH Co.,
కి గోడ గడియారములు, అలారం టైం పీసులు అన్నిరకముల ఎలక్ట్రానిక్ గడియారములు గ్యారంటీగా రిపేరు చేయబడును.



ESTD: 1955 గ్లోబ్ వాచ్‌కో
Opp:టౌన్‌హాల్, ట్రంకురోడ్డు, నెల్లూరు

THE UNDISPUTED LEADER

KING AMONG CEMENTS

Priya Cement

43 / 53 / Coastal King / Super Grade Cement

నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ తొరవ

సినీనిర్మాత ఎం.మధుసూధన్ విజేతలకు బహుమతులు పంచిపెట్టారు.

చీటింగ్ చేయలేదు - బాషా వివరణ

పొదలకూరు రోడ్డులోని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో తాను తన భాగస్తులను, ప్లాట్లు కొన్నవారినెవరినీ మోసగించలేదని 13వ వార్డు కౌన్సిలర్ షేక్ బాషా చెప్పారు. గత వారం జమీన్‌రైతులో తనపై వచ్చిన వార్తకు వివరణపంపారాయన. ప్లాట్ల కొనుగోళ్లలో ముందుగా పెట్టుబడి పెట్టని విషయం వాస్తవమని, నెలరోజుల తర్వాత పెద్ద మనుషుల ముందు తన భాగం మొత్తం కట్టానన్నారు. అయినా తన భాగంగా వచ్చిన రెండు ప్లాట్లకు తాను టోకన్ అడ్వాన్స్ తీసుకున్నాక కూడా, అధిక లాభం కోసం వేరే వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేసి తనపై పోలీసులకు రామయ్య, ఉస్మాన్ జాని ఫిర్యాదు చేయడం అన్యాయమన్నారు. తప్పు రామయ్య, ఉస్మాన్ జానిలదే కాబట్టి తనకు వాళ్లు25 వేలుపెద్దల సమక్షంలో చెల్లించినట్లు చెప్పారు. తమ బెంగుళూరు రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా జరుగుతూందని, తనను రాజకీయంగా దెబ్బ తీయను తెలుగుదేశం పార్టీలోని ప్రత్యర్థి వర్గమే తన భాగస్తులను కేసులు పెట్టేలా ప్రోత్సహించిందన్నాడు.

ఎస్వీయూ సెట్‌లో నెల్లూరీయులకు ర్యాంకులు

ఈ రోజు (12తేది) ప్రకటించిన ఎస్వీయూ సెట్ - 2002 ఫలితాల్లో ఎంఎస్‌సి కంప్యూటర్ సైన్స్ విభాగంలో నెల్లూరు విద్యార్థులు ఎప్పటి మాదిరిగానే ర్యాంకులు సాధించారు. పొగతోటలోని కోస్టల్ కంప్యూటర్ సెంటర్‌లో శిక్షణ పొందిన టి.సుప్రజ రెండవ ర్యాంకు, పి.సుబ్బారెడ్డి మూడవ ర్యాంకు, కెవిఎన్. పల్లవి పదమూడవ ర్యాంకు సాధించారు. ఈ మధ్య ప్రకటించి ఏయూసెట్‌లోనూ కోస్టల్ కోచింగ్ సెంటర్ శిక్షణ పొందిన విద్యార్థి ఈశ్వరబాబు కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో ఐదవ ర్యాంకు సాధించాడు.

రౌడీ ఆగడాలు

ఆత్మకూరులో పేరుగాంచిన రౌడీ సితార దెబ్బకు ప్రజలు హడలి చస్తున్నారు. నిత్యం మారణాయుధాలు ధరించి ఇళ్లలో దూరి దొంగతనాలు చేయడం తోపాటు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం దినచర్యగా మారింది. ఇప్పటికే పలు దొంగతనాల కేసుల్లో ముద్దాయిగిన సితార బుచ్చి రెడ్డిపాళెంలో జరిగిన పాపాల సుధాకర్ హత్య కేసులోనూ ముద్దాయి. 11తేది ఆత్మకూరు పట్టణంలోని పంటవీధిలోని ఓ ఇంట్లో దూరి గందరగోళం సృష్టించిన సితారను ప్రజలు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పోలీసులు ఈ రౌడీషీటర్ పట్ల చూపే ప్రత్యేక అభిమానం వల్ల ఇతని ఆగడాలు ఎక్కువై పోతున్నాయని ప్రజల ఆరోపణ. ఇంత బరితెగించి వ్యవహరించే రౌడీ పట్ల పోలీసులు ఉదాసీన వైఖరి వ్యవహరించడం దారుణం. రౌడీల ఆగడాలను అణిచేస్తానని చెబుతుండే ఎస్పీ గారికి సితార విషయం తెలియదా?

బియ్యం గింజలు

మొదటి పేజీ తొరవ

వినియోగించుకున్నాడు ముఖ్యమంత్రి. ప్రతి జిల్లాలోనూ ఎమ్మెల్యేలకు అధికారం కట్టబెట్టి, వారు ఇచ్చిన చీటీల ప్రకారం వేలాది టన్నుల బియ్యం విడుదల చేయించాడు. కలెక్టర్లు నిస్సహాయంగా ప్రభుత్వ ఆదేశాలు పాటించడంతో మొత్తం పథకం దుర్వినియోగమై పోయింది. గుంటూరు వంటి ఒకటి రెండు చోట్ల మాత్రమే కలెక్టర్లు గట్టిగా నిలబడి బియ్యం దుర్వినియోగం కొంతలో కొంత నిలిపారు. తతిమా చోట్ల తెలుగునేతలు బహిరంగంగా వేల టన్నుల బియ్యం బజారుకు తరలించారు; రైస్ మిల్లు ఓనర్లు తిరిగి ఆ బియ్యాన్ని ఎఫ్‌సిఐ లెవీగా సరఫరా చేశారు.


ఈ పథకం క్రింద కేంద్రం ఎఫ్‌సిఐ ద్వారా బియ్యం వుచితంగా ఇచ్చింది; రాష్ట్ర ప్రభుత్వం తన పార్టీ నేతలకు అయిదున్నర రూపాయల లెక్క కట్టి ఇచ్చారు. వారు ఆరున్నర రూపాయలకు మిల్లర్లకు అమ్మారు; మిల్లర్లు 9 రూపాయల రేటుకు తిరిగి ఎఫ్‌సిఐకి లెవీ ఇచ్చారు. ఎఫ్‌సిఐ గోడౌన్ల నుంచి బయలు దేరిన బియ్యం ఇందరికి లాభం కల్గించి తిరిగి క్షేమంగా అవే గోడౌన్లకు చేరాయన్న మాట. ఇంత దుర్మార్గమైన దోపిడీ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు రాత్రికి రాత్రి కోటీశ్వరులై పోయారు.

తన పార్టీలోని వ్యక్తులు ఆర్థికంగా బలవంతులైతే ఎన్నికలలో ప్రచారం సులభమౌతుందన్నది చంద్రబాబు అంచనా. ఇంత కాలం జన్మభూమి కార్యక్రమాన్ని అదే పనికి వాడారు ఆయన. ఇప్పుడు పనికి ఆహార పథకం మరింత బాగా పనికి వచ్చింది. కాంగ్రెస్ బలహీనంగా వుండడంతో తనను ప్రశ్నించే వారు ఎవరూ లేరన్న ధైర్యంతో వుండినాడు; కాని ఈ అంశం కోర్టు పరిశీలనకు వెళ్లడంతో ఇరకాటంలో పడిపోయాడు. కోర్టు కనుక ఈ పథకం అమలుపై విచారణకు ఆదేశం ఇస్తే - బీహార్‌లో లల్లూ ప్రసాద్ యాదవ్ మాదిరి చంద్రబాబు సమస్యలలో పడిపోతాడు. వందలాది మంది అధికారుల ఉద్యోగాలకు ఎసరు వస్తుంది.



కోవూరు షుగర్ ఫ్యాక్టరీ స్థితిగతులను ఫ్యాక్టరీ ఛేర్మన్ నామంతు సుబ్బారెడ్డి, ఇతర అధికారులను అడిగి తెలుసుకొంటున్న నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, సిపిఎం నేత నారు కృష్ణయ్య, నెల్లూరు మునిసిపల్ వైస్ ఛేర్మన్ సందానిబాషా తదితరులు.

సంస్మరణ



మా తండ్రి

పోతిరెడ్డి సుబ్బారెడ్డి గారు

చల్లని చూపులు మాపై నిలిపి
ఎల్లవేళలా అండగా నిలిచి
పిలువకనే పలికే
మా పాలిట దేవుడు

భౌతికంగా వారు లేకపోయినా
వారి ఆశీస్సులు మాకుంటాయి దండిగా మెండుగా
ఆ ఆశీస్సుల బలంతో ముందడుగు వేస్తూ
వారి ఆశయాల బాటలో పయనిస్తూ

16.7.2002తేది దీపోత్థ వీర్థంతి సందర్భంలో వారిని సంస్మరించుకుంటూ వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ...

అశ్రునయనాలతో

పోతిరెడ్డి శ్యామసుందరరెడ్డి - పోతిరెడ్డి వినీల్‌కుమార్‌రెడ్డి

తల్లి:రుక్మిణమ్మ భార్య: శారద అత్త: తిరుమూరు కృష్ణవేణమ్మ

బావమరుదులు: టి.ఎల్.ప్రసాద్‌రెడ్డి... జయశ్రీ (USA)
టి.వరదారెడ్డి... మల్లీశ్వరి (USA) టి.కృష్ణారెడ్డి

తోడల్లుళ్లు: శ్రీమతి & శ్రీ రమణారెడ్డి, శ్రీమతి & శ్రీ సిద్ధారెడ్డి

తోడల్లుడి కుమార్తెలు.... అల్లుళ్లు

సుధామాధురి ... వెంకట కృష్ణారెడ్డి K. (USA), మౌనిజ ... శ్రీధర్‌రెడ్డి M. (USA)
నలుబోలు శ్రీధర్‌రెడ్డి ... జ్యోతి (కెనడా), S. వెంకటేష్ రెడ్డి... శాలిని, S. శ్రీనివాస రెడ్డి

జమీన్‌రైతు చందా

సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ. 800లు
చెక్కు ద్వారా చందా చెల్లించు వారు అదనంగా బ్యాంక్ కమీషన్ రూ.40లు కలిపి పంపండి.

డిటిపి ఆపరేటర్ కావలెను

'అను' ఫాంట్స్, పేజ్‌మేకర్‌లతో పరిచయం కల్గిన డిటిపి ఆపరేటర్ కావలెను. వెంటనే సంప్రదించండి!

జమీన్‌రైతు

బిగతోట - నెల్లూరు - 524 001
ఫోన్: 327354

ఆలయాలకు దక్షిణ జలస్థావరాలు ఆగమ శాస్త్రంలో ఆపద సూచికలు!

* దక్షిణం జలస్థావరం ఆలయాలకు మంచిది కాదన్నారు. వివరించండి.

ఎం.సుధాకర్‌రెడ్డి లేబాల

ఆలయ నిర్మాణం, కళ్యాణ మండప నిర్మాణం ఒకే ప్రాంతంలో అదీ వ్యవసాయ క్షేత్రాలలో, ఆటవీ ప్రాంతాలలో చేసేటప్పుడు, నైరుతి నిర్మాణాలు యజమానిని అకస్మాత్ ఆపదలకు, ఆర్థిక దివాలాకు దారి తీస్తాయి. పశ్చిమ, దక్షిణ నిర్మాణాలే తప్ప నైరుతి, ఈశాన్య నిర్మాణాలు కూడదు. నైరుతి మరణం, ఈశాన్యం జననం అని శాస్త్రం చెబుతుంది. దక్షిణ జల స్థావరాలు ఆపత్ సూచికాలు కూడా !

* అపార్టమెంట్‌లో మా ఫ్లాటుకు దిక్కులు పెరిగినట్లయితే యాంగిల్ టు యాంగిల్ హద్దులు నిర్మించు కోవడం మంచిది.

* తమధ్య మా ఇల్లు ఒకరినికి మాపించాం. కొద్ది రోజుల్లో ఆపద ముంచు కొస్తుందని చెప్పాడు. పైగా భైరవపూజ చేయించాలన్నాడు.

ని.లక్ష్మీ శైలజ బెంగుళూరు

వాస్తు లోపాలు సరిచూసుకోమని మీకు చెప్పాలి. లేదా యంత్రం ప్రతిష్ఠ చేయమని చెప్పాలి. భైరవ పూజ అన్నాడంటే అతను మోసగాడి క్రిందే లెక్క!

* మాడు ద్వారాలు ఎదురెదురుగా ఉండకూడదంటారు. మా యింట్లో మూడు ద్వారాలున్నాయి. అందులో మొదటిది కటాంజనం !

ఎన్.యశోధరరెడ్డి నూళ్ళూరుపేట

కటాంజనం(గ్రిల్ డోరు) ద్వారం క్రింద లెక్క లోకి రాదు. అందువల్ల మీరు భయ పడాల్సిన అవసరం లేదు.

* మా వెరట్లో కర్వేపాకు చెట్టుంది కష్టాలంటారే?

అవసరం తీరాక కొందరు ఆ మాటంటారు. ఎదురింట్లో పచ్చని చెట్టుంటే చూసి మరి కొందరు ఈ మాట అంటుంటారు.

* తూర్పు సూర్య కిరణాలను ఈశాన్యం దేవుడి గదిలోకి పడేలా వాస్తుపరంగా నిర్మించు కోవచ్చా?

ఎ.బాలత్రిపురసుందరి విజయవాడ

నిర్మించు కోవచ్చు. ఉత్తరాయణ కాలంలో ఈ అవకాశం ఎక్కువ.

వాస్తు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 338159

వాస్తు సందేహాలకు పాయసం సుబ్రహ్మణ్య మహర్షి పత్రికాముఖంగా సమాధానాలిస్తారు. ప్రశ్నలు పంపవలసిన చిరునామా -

ఆచార్య సుబ్రహ్మణ్యమహర్షి,
c/o జమీన్‌రైతు,
పొగతోట సెంటర్, నెల్లూరు - 1

రెండు బాల్కనీలొస్తాయి వాటి గోడ రాండప్ చేశారు. అలా చేయవచ్చా ?

ఎన్.నాగకళ్యాణి తిరుపతి

అలా రాండప్ చేయడం వల్ల



అత్మకూరు బస్టాండ్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి మొదటి స్లాబు నిర్మాణానికి టెంకాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, ప్రక్కన నైస్‌ఛేర్మన్ సందాని, కౌన్సిలర్లు సుధాకర్, సురేష్, రామకృష్ణారెడ్డి తదితరులున్నారు.

జిల్లావార్తలు

5పేజీ తొరవ

సమస్య లేకపోయినా ఉప్పు నీటి సమస్య మాత్రం అనేక గ్రామాలలో ఉంది. ఈ పథకాలపై అజమాయిషీ లేక గ్రామాల్లో ఎవరిష్టం వచ్చినట్లు వారు వాడుకోవడంతో మోటార్లు తరచూ చెడిపోతున్నాయి. తర్వాత రిపేర్లకు నోచుకోవటం లేదు. తాగునీటి సమస్య వల్ల నియోజక వర్గంలోని పలుచోట్ల నీటి పథకాలున్న 113గ్రామాలలోనే కాకుండా పలుచోట్ల తాగునీటి సమస్య వుంది. నియోజక వర్గ కేంద్రమైన వెంకటగిరిలో 40వేల జనాభా వున్న పంచాయితీనిర్వహణ సరిగాలేక నీరందడం లేదు. కొళాయిలకు అక్రమ మోటార్లు, లెక్కకు మించి ఉండటం, గుంటల్లో కొళాయిలు అమర్చి ఉండటం, రోజూ రెండు పూటల నీరు అందించే సామర్థ్యం ఉన్నా, దెబ్బతిన్న మోటార్ల స్థానంలో కొత్త మోటార్లు బిగించడం లేదు. వీటికి మరమ్మత్తులు జరపడం వంటి చర్యలు చేపట్టక పోవడం వల్ల ఓవర్ హెడ్ ట్యాంకులు నీటితో నిండక కొళాయిల్లో ఒక్క పూట కూడా సరిగా నీళ్లు రావడంలేదు. పల్లివేడులోని ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ పోలీస్ తొమ్మిదో బెటాలియన్‌లో వందలాది పోలీస్ కుటుంబాలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. పోలీస్ వర్గాలే ట్యాంకర్ల ద్వారా రోజూ నీటిని సరఫరా చేస్తున్నారు. తెలుగు గంగ కాలువ నీరు పక్కనే పోతున్నా సమీప గ్రామాల వారికి నీటి పథకాలు పని చేయక తాగునీటికి అల్లాడు తున్న గ్రామాల జాబితాలో బంగారుపేట, జంగాలపల్లి ఉన్నాయి.

వెంకటగిరి నియోజక వర్గంలో తాగునీటి సమస్య తీవ్రమౌతున్నా ప్రభుత్వం సరిగా స్పందించడం లేదని, అధికార్లు పట్టించు కోవడంలేదని ఎమ్మెల్యే నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ పలుసార్లు విమర్శించారు. కాని అధికార్లకు చీమకుట్టినట్లు కూడా లేదు.

వైభవంగా ముగిసిన వెంగమాంబ ఉత్సవాలు

నర్రవాడలో ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే వెంగమాంబ పేరంటాల ఉత్సవాలు వైభవంగా జరిగి ఈ ఏడాది ప్రత్యేక గుర్తింపును తెచ్చి పెట్టాయి. బిజెపి జాతీయ అధ్యక్షుడు వెంకయ్యనాయుడు సతీసమేతంగా వెంగమాంబ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కళ్యాణం నిర్వహించడం ఒక ప్రత్యేక ఆకర్షణ అయ్యింది. అమ్మవారి జీవిత చరిత్రను సినిమా తీసే కార్యక్రమానికి మాజీ మంత్రి మాదాల జానకిరాం శ్రీకారం చుట్టి, వెంకయ్య దంపతులచే తొలి క్లాప్ కొట్టించడంతో తిరునాళ్ల సందడికి రాజకీయ, సినిమా సందడి కూడా నెలకొనింది. మాదాల జానకిరాం, కంభం విజయరామిరెడ్డిలు వెంకయ్యనాయుడును కేంద్రమంత్రి హోదాలో ఉదయగిరికి ఆహ్వానించి పలు అభివృద్ధి కార్యక్రమాలతోపాలు పంచుకొని వెంగమాంబ కళ్యాణ వేదికను ప్రారంభించి, తిరునాళ్లలో పాలు పంచుకొనే విధంగా కార్యక్రమం రూపొందించారు. ఈయనకు తోడుగా రాష్ట్రానికి చెందిన మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, దండు శివరామరాజుల తోపాటు ఎమ్మెల్సీ కరణం బలరాం, శాసన సభ్యులు దివి శివరాం, తిరుపతి నాయుడు, బల్లిదుర్గాప్రసాద్, జిల్లా పరిషత్ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్ తదితరులు పాల్గొని ఏర్పాట్లు చేశారు. వెంగమాంబ ట్రస్ట్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినమునలయ్య చాలా ఉత్సాహంగా ఏర్పాట్లు పర్యవేక్షించి అందరి మన్ననలు పొందారు. వెంగమాంబ ఆలయం చుట్టూ రాజకీయాలు పెనవేసుకొన్న నేపథ్యంలో తిరునాళ్ల ఏ మాత్రం సక్సెస్ అవుతుందోనన్న సందేహాలకు ముసలయ్య తెరవేశారు. అంతేగాక హుండి రాబడి, టిక్కెట్ల విక్రయం, తలనీలాలు, వస్త్రాల వేలం తదితరాల ద్వారా మొత్తం 23,36,433 లక్షల రూపాయలు రాబడి వచ్చిందని ఈ నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ముసలయ్య 'జమీన్‌రైతు'కు చెప్పారు.

ఈదూరులో న్యాయవిజ్ఞాన వేదిక

తోటపల్లి గూడూరు మండలం ఈదూరు గ్రామ జిల్లా పరిషత్ హైస్కూలులో శనివారం జిల్లా లీగల్ సెల్ అథారిటి నేతృత్వంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు న్యాయ విజ్ఞాన వేదికను నిర్వహించారు. జి.సత్యనారాయణ న్యాయ విజ్ఞాన వేదిక ద్వారా, లీగల్ సెల్ అథారిటి, సేవలు ఎలా పొందాలో వివరించారు. కక్షలు, కార్పణ్యాలు పెంచుకొని, వ్యాజ్యాలు పొడిగించడం సమంజసం కాదన్నారు. చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఈదూరు గ్రామ న్యాయవాది టంగుటూరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ కొందరు అధికారుల దుందుడుకు విధానాలవల్ల పేదలకు న్యాయం జరగడం లేదని, అధికార యంత్రాంగానికి న్యాయ విజ్ఞాన శిక్షణ తప్పని సరిగా ఇవ్వాలని సూచించారు. ఇందుకాయన హైకోర్టు న్యాయమూర్తి చెప్పిన అభిప్రాయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సీనియర్ న్యాయవాదులు జేసుదాస్, బలరామయ్య, కోటయ్య, జూనియర్ లాయర్లు భాస్కర్, గోపాల్ రెడ్డి, న్యాయ విజ్ఞాన వేదిక అవసరాన్ని వివరించారు. ఈ సదస్సులో సర్పంచ్ టంగుటూరు శ్రీనివాసులురెడ్డి, టి. పద్మనాభరెడ్డి, జలదంకి ప్రభాకరరెడ్డి, డాక్టరు సూర్యనారాయణ, ఎమ్మార్వో ప్రశాంతకుమారి, గ్రామ కార్యదర్శులు జహీర్, సుధాకరరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఊళ్లోకి వచ్చిన కోడూరు బ్రాందీ షాపు

ఊరికి దూరంగా వుండాల్సిన బ్రాందీ షాపును గ్రామస్తులు ఏరికోరి గ్రామం మధ్యలోకి తీసుకొచ్చారు. మైపాడుకు చెందిన ఆసామి కోడూరులో బ్రాందీ షాపుకు అనుమతి తెచ్చాడు. ఊరికి దూరంగా షాపు కట్టాలని కొంత స్థలాన్ని ఎంచుకొని రాయి, గీయి తోలుకున్నాడు. గ్రామం మీద శ్రద్ధ కలిగిన యువనాయకులు అక్కడ కట్టరాదని అడ్డుకున్నారు. దాంతో బ్రాందీ షాపు యజమాని, కొందరు గ్రామ రైతులతో పర్మిట్ చేసుకొని ఏకంగా పట్టాకొంత, శివాయి కొంత కలిసిన స్థలంలో పడి గ్రామంలో చక్కగా బ్రాందీ షాపు ఏర్పాటు చేశాడు. కుటుంబాలు కాపుర ముండే ప్రదేశంతోపాటు, నిత్యం ఆడ పిల్లలు స్కూలుకు పోయే రహదారి కూడలి, ఉత్తరోత్తరా ఈ బ్రాందీ షాపు గుండా రచ్చలు, రావిళ్లు వస్తాయోమోనని గ్రామస్తులు హడలి పోతున్నారు.

పంచాయతీకి ప్రజల బాకీ 20లక్షలు

పొదలకూరు పంచాయతీ పరిధిలో 1995వ సంవత్సరం నుంచి యిప్పటివరకు ఇంటిపన్నుల బకాయిలు, కొళాయిల కనెక్షన్లకు కట్టవలసిన డిపాజిట్లు సుమారు 20లక్షల రూపాయలు ప్రజల దగ్గర నుంచి పంచాయితీకి వసూలు కావలసి వుందని కార్యదర్శి మురళీమోహన్ తెలిపారు. ఇంటి పన్నులు చెల్లించని వారందరూ త్వరలోనే చెల్లించాలని కోరారు. గతంలో డిపాజిట్ కట్టకుండా కొళాయి కనెక్షన్లు అక్రమంగా తీసుకున్న వారు వెంటనే డిపాజిట్ కట్టాలని, వారికి 500రూపాయలు అపరాధ రుసుం కూడా విధిస్తామన్నారు. పొదలకూరు పంచాయితీ పరిధిలో 350 అక్రమ కొళాయి కనెక్షన్లున్నాయని, 150మోటార్లు అక్రమంగా కొళాయిలకు బిగించి వున్నాయని, త్వరలో వీరి కనెక్షన్లు కట్ చేస్తామని మురళీమోహన్ హెచ్చరించారు.

పారా హుషార్!!

5వ పేజీ తొరవ

రావు, ఎంఐఓ మనోహరరెడ్డిలు తెలిపారు. ఈ నెల 6తేదిన తోడేరు, చాటగొట్ల, మరుపూరు గ్రామాలలో 15మంది బాల కార్మికులను బ్రిడ్జి కోర్సుకు, 12మందిని ఆయా గ్రామాల సమీప పాఠశాలల్లో చేర్పించడం జరిగిందన్నారు. బాల కార్మికుల చేత పని చేయించుకొంటున్న యజమానులపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: NELLORE
E.P.No: 24/2000
O.S.No.15/1989
Cherukuru Bapaiah (Died)
Cherukuru Venkata Rao -D.Hr.
Vs.
G. Sreenivasamma - J.Dr.
The Schedule property will be sold in Public Auction in the above E.P. by the Hon'ble Court on 16.7.02 at 10.30a.m. and any one can come and bid.
SCHEDULE: Nellore Dt.Regn. - Nellore Town Sub. Registration - Nellore Bit II - Plot No:20, B-Block, 26 Layout Plan - L.P.No:66/82 - Ward No:27/2-1473 - Assessment No.49794 14 1/2 Ankanams terraced building out of 39 Ankanams of vacant site bounded by:
East: Road
South: House of Surya Prakash Rao.
West: Plot No:13.
North: Road
D.Hr. Value - Rs.1,00,000/-
Amin's Value - Rs.5,00,000/-
Date of Auction 16.7.02 at 10.30a.m.
Nellore,
Dt. 12.7.02
D.NARENDRA REDDY

జమీన్‌రైతు చందా

సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ. 800లు
చెక్కు ద్వారా చందా చెల్లించు వారు అదనంగా బ్యాంక్ కమీషన్ రూ.40లు కలిపి పంపండి

అబ్బో! నాకు భలే సిగ్గు

శృంగార షోకీలా 'షకీలా' బోక్

పినిమా తారలకు ప్రేక్షకులు గొప్పోల్లా కమపతారు. వాళ్లు ఏం చెప్పినా మనం చెవుల్లో పూలు పెట్టుకొని వింటామన్న నమ్మకం వారిది. వంటి మీద గుడ్డ పేలికలతో అంగాంగ ప్రదర్శనతో మళయాళ సినీ రంగాన్ని గందర గోళం చేసిన షకీలా తనకు సిగ్గు ఎక్కువని చెబుతోంది. నాలుగేళ్ల పాటు మళయాళ చిత్రసీమను ఒక ఊపు ఊపిన ఆంధ్రా యువతి, సెక్సీబాంబ్ షకీలా ఒక్కసారిగా అక్కడి చిత్రాల్లో నటించడం మానేసింది. ప్రస్తుతం చెన్నైలో స్థిరపడ్డ షకీలాను ఈ విషయమై కదపగా నిజాయితీగానే సమాధానం చెప్పింది. తాను ఎలాంటి చిత్రాల్లో నటించానో అందరికీ తెల్సిందేనని తాను నటించిన తొలి మళయాళ చిత్రం 'కిన్నార తుంబి గళీలో ' పాత్ర పరంగా గ్లామర్‌గా కనిపించడంతో ఇక నిర్మాత లంతా మా ఇంటి ముందు క్యూ కట్టారు. తక్కువ బడ్జెట్‌తో అన్నీ అటువంటి చిత్రాలితీశారు. నా చిత్రాల వల్ల అందరూ లాభపడినా మళయాళ పరిశ్రమ అనారోగ్యంగా తయారవ్వడానికి నేనే కారకురాలని నిందించారు. అనవసరంగా గొడవలు పడడం నాకు ఇష్టం లేదు. ఒకే రకం చిత్రాల్లో ఎన్నాళ్లు కనిపించాలి. మొదట్నుంచి నేను విడియస్తురాలిని. సిగ్గెక్కువ. డబ్బు కోసం మనసును ప్రతి రోజూ చంపుకోలేను. అందుకే ఇక మళయాళ చిత్రాల్లో నటించడం మానేస్తున్నాను. ఇక నుండి తెలుగు, తమిళ చిత్రాల్లో నటిస్తాను. జయం చిత్రంలో కనపడిన హోమ్లీ క్యారక్టర్స్‌లో ఇక కనపడతానంటూంది షకీలా. సెక్సీబాంబ్‌ను హోమ్లీ క్యారక్టర్స్‌లో ప్రేక్షకులు చూస్తారంటారా ?

సినీ మొగుడొద్దు బాబూ!

రంభ రొద

తన వంపుసొంపుల వయ్యారాలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన రంభ తాను పెళ్లి అంటూ చేసుకుంటే, సినీ పరిశ్రమకు సంబంధించిన వారిని చేసుకోనని చెబుతోంది. సినీ పరిశ్రమలో అందరికి గబ్బు చరిత్ర వుంటుంది అందువల్ల బయట సంబంధాలే బెస్ట్ అంటోంది. ఈ గబ్బు పరిశ్రమలో తార. తన ఇంటికి వచ్చిన వాళ్లు, తన ఇంట్లో వున్న వాళ్లు తన గూర్చి ఏం మాట్లాడుతున్నారో తెలుసుకోను రంభ ఇంట్లోని ప్రతిగదిలో రహస్య కెమరాలు పెట్టి రిమోట్‌ను తన గదిలో బిగించుకొంది. ఏమిటీ వింత ఏర్పాట్లు అంటే; ముందు జాగ్రత్తకోసమే అంటుంది. తాను తీస్తున్న త్రీడోజెస్ చిత్రం హిట్ అయితే వరుసగా మరికొన్ని చిత్రాలు తీస్తానంది. లేకుంటే టివి సీరియల్స్‌తో సరిపెట్టుకొంటానంది. పెళ్లయ్యాక అక్క, అమ్మ క్యారెక్టర్లు పోషించని రంభ తేల్చి చెప్పింది. ఈ మధ్య మిలటరీ తమిళ చిత్రం దర్శకుడు సాయిసురేష్ రంభకు లైనేసి విఫలమయ్యాడు. పత్రికలలో తమ మధ్య ఏదో వుందంటూ ఈ యువ దర్శకుడు వదంతులు రేపినా రంభ పట్టించుకోలేదు.

పాటకు పదిలక్షలు

హీరోయిన్ సిమ్రాన్‌కు తమిళంలో మంచి డిమాండ్ వున్న సంగతి అందరికీ తెల్సిందే. హీరో విజయ్ నటిస్తున్న ఒక చిత్రంలో ఒకే పాటలో కనిపించడానికి సిమ్రాన్ పదిలక్షలు పారితోషికం తీసుకొంది. పాటకు పది లక్షలా అంటే గతంలో వన్స్‌మోర్, తుళ్లాడ మనమమ్‌తుళ్లుం, ప్రియమానవళే చిత్రాలను ఈ చిత్ర నిర్మాత నన్ను విజయ్‌ను పెట్టి తీశారు. ఆ గౌరవంతోనే పది లక్షలతో సరిపెట్టుకొన్నాను. లేకుంటే ఛార్జి ఇంకా పెద్ద మొత్తంలో వుండేదంది.

నేను భలే చిలిపినండీ!

శ్రేయ డబ్బా

నిన్నగాక మొన్న సినిమాల్లోకి వచ్చిన శ్రేయ తెలివైన పిల్ల. తారలకు ఉండాల్సిన అవలక్షణాలన్నీ పుష్కలంగా ఉన్నాయి. అతి చేష్టలు, అబద్ధాలు, ప్రచారం కోసం తప్పుడు దారులు ఇలా అన్నీ తనకు చేతవచ్చునని చెబుతోంది. సంతోషం చిత్రం చూసిన వాళ్లను ఆ చిత్రంలో సెకండ్ హీరోయిన్ పాత్ర పోషించిన 'శ్రేయ' బాగా ఆకర్షించింది. నటనలో శ్రేయ మంచి మార్కులు కొట్టేయడంతో వచ్చే ఏడాది వరకు ఆమె మాడింగ్‌ల డైరీ ఫుల్ అయిపోయింది. సంతోషం హిందీ రీమేక్‌లో శ్రేయ తాను తెలుగులో పోషించిన పాత్రను తిరిగి పోషిస్తోంది. నేను మొదట్నుంచి చిలిపి పిల్లను; అబద్ధాలు అందంగా చెప్పి ప్రమాదాల నుంచి తప్పించుకోనేదాన్ని. పరీక్షల్లో కాపీ కొట్టేదాన్ని, కాని ఎవరికీ తెలిసేది కాదు. ప్రాక్టింగ్ అవసరం లేదని, మేకప్ అంటే ఇష్టం లేదని పత్రికల వారికి అబద్ధాలు చెప్పేస్తుంటాను. అమాయకురాలిగా ముఖం పెట్టి చెప్పడం వల్ల పత్రికల వాళ్లు కూడా నమ్మేస్తున్నట్లు చెప్పుకొచ్చింది.

బోర్‌అనిపిస్తే మానేస్తాను!

ఇప్పటి వరకు 190 తెలుగు, తమిళ, కన్నడ చిత్రాల్లో అందమైన అమ్మ, అక్క, వదినగా కన్పించిన నటి సుధ యూత్ ఫ్రెండ్‌తో ఈ మధ్య తయారవుతున్న ప్రతి సినిమాలో సుధ హీరోకో, హీరోయిన్‌కో అమ్మగా కనిపిస్తున్నారు. ఈ విషయమై ఆమెనడిగితే ఈ కొత్తతరం హీరో, హీరోయిన్లకు అమ్మగా నటించడం ఆనందంగా వుంది. ప్రేక్షకులు ఆదరించినంతకాలం నాకు బోర్ కొట్టనంతకాలం ఈ క్యారెక్టర్స్‌లో కనిపిస్తాను. ఆ తర్వాత సినిమాల్లో కనపడను. నెగటివ్ టచ్ వున్న అమ్మ, అత్త పాత్రలు పోషిందాలనివున్నా నిర్మాత, దర్శకులు అవకాశం ఇవ్వగ, ఒకే రైపు పాత్రలు ఇస్తున్నట్లు చెప్పింది.



'ప్రేమలో_ పావని - కళ్యాణ్'లో అంకిత, దీపక్

ఏడేళ్ల 'ప్రేమ'కు తాళి

హీరోయిన్ రోజా - దర్శకుడు సెల్వమణిల మధ్య గత పదేళ్లుగా జరుగుతున్న ప్రేమాయణం ఫలించి, ఇద్దరూ వైవాహిక బంధంతో దంపతులు కాబోతున్నారు. తిరుపతికి చెందిన నటి రోజా సినీరంగ ప్రవేశం చేసి ఇప్పటికి 11యేళ్లయ్యింది. ఈ కాలంలో రెండు వందలకు పైగా తెలుగు, తమిళ, మళయాళ చిత్రాల్లో నటించింది. వున్న దున్నట్లు మాట్లాడే అలవాటు వల్ల పెద్ద హీరో కమలహసన్‌తో గొడవ తెచ్చుకొంది. స్వంత చిత్రం తీయాలన్న తపనతో చేతులు కాల్చుకొని అప్పుల పాలై, కోర్టు తీర్పు మేరకు శిక్ష కూడా అనుభవించింది. 11 యేళ్ల రోజా నట జీవితంలో ఎన్నో ఎగుడు దిగుడులున్నా దశాబ్దం పైగా రోజా, దర్శకుడు సెల్వమణి మధ్యసాగిన ప్రేమలో మాత్రం నిజాయితీ వుంది. అందుకే వారి ప్రేమకథ ఎట్టకేలకు పెళ్లి మండపానికి దారితీసింది. చామంతి చిత్రాన్ని తెలుగు, తమిళంలో తీస్తున్నప్పుడు రోజా ఆ చిత్ర దర్శకుడు సెల్వమణితో ప్రేమలో పడింది. ఇద్దరికీ ఇది తొలి చిత్రం. తమ కెరీర్ దృష్ట్యా ఇద్దరు వెంటనే పెళ్లి చేసుకోకూడదనుకున్నారు. ఎలాంటి భేషజాలు లేకుండా, అనేక రకాల ఆకర్షణలుండే సినిమా పరిశ్రమలో వుంటూ వాటికి లొంగకుండా తమ ప్రేమను దివదినాభివృద్ధి చేసుకున్నారు. జూలై 21తేది తిరుపతిలో

హైదరాబాద్ సినిమా వార్తలు

పెళ్లికి అన్నిఏర్పాట్లు చేసుకుంటున్నారు. సినీ పరిశ్రమలో ఇంత సుదీర్ఘ కాలం ప్రేమికులై వుండి దంపతులౌతున్న అరుదైన రికార్డు రోజా - సెల్వమణి స్వంతమయ్యిందనాలి. వ్యాపి మేరీడ్ లైఫ్ రోజా.

కొత్త హీరోయిన్లను తక్కువ చేయవద్దు!

రాజశేఖర్ హీరోగా నటిస్తున్న దాను, భరతసింహారెడ్డి చిత్రాల్లో మీనా నటిస్తూంది. మీడింగ్ గ్యాప్‌లో మార్కెటుతూ కొత్త హీరోయిన్లు రావడం వల్ల మీకేమైనా మైనస్ అయ్యిందనుకుంటున్నారా అంటే లేదంది. కొత్త వాళ్లు పరిశ్రమకు రావడం మంచిదంది. ఇప్పుడొచ్చేవాళ్లు ధరించే కాస్ట్యూమ్స్, చేసుకొనే హెయిర్ స్టయిల్స్‌లో కొత్తదనం కనిపిస్తోంది. మాతరం కన్నా ఈతరం హీరోయిన్లు, ఆకర్షణీయంగా కనపడుతున్నారు. వారి ద్వారా నేను చాలా నేర్చుకొంటున్నాను. కొత్త కథానాయికలు రావడం వల్ల వాళ్లను చూసి వాలాంటి వాళ్లలో ఉత్సాహం పెరుగుతుంది. వారికి ధీటుగా నేను కూడా వుండాలన్న ఉద్దేశ్యంతో ఇంకా శ్రద్ధగా నటించడం తోపాటు, అందంగా వుండను పలు జాగ్రత్తలు తీసుకొంటున్నట్లు మీనా చెప్పింది.

కలలు కనే లయ!

హీరోయిన్ లయకు విపరీతంగా కలలు వస్తుంటాయట. ఈ కలల్లో అందమైన యువకుడు కనపడుతుంటాడట. నిజ జీవితంలో మాత్రం అటువంటి యువకుడెవరూ ఇప్పటి వరకు తారస

కొరవ 11వ పేజీలో

'నీతో' సినిమా చూడాలని లేదు

ప్రముఖ దర్శకుడు కె. రాఘవేంద్ర రావు కుమారుడు సూర్యప్రకాష్‌ను హీరోగా పరిచయం చేస్తూ ఉషా కిరణ్ మూవీస్ సంస్థ అధినేత రామోజీరావు "నీతో" చిత్రాన్నినిర్మించాడు. దర్శకుడు మహేంద్ర కుమారుడు జాన్ మహేంద్ర ఈచిత్రానికి దర్శకత్వం వహించాడు, కథ జాన్ మహేంద్రే వ్రాశాడు.

ఇది ఒక మామూలు ప్రేమకథ. అసహజత్వం ఎక్కువగా వుంది. హీరో మాధవ్ (సూర్యప్రకాష్) హీరోయిన్ శాలిని (మెహెక్), హీరో తండ్రి (ప్రకాష్‌రాజ్) హీరోయిన్ తండ్రి (తనికెళ్ల భరణి) ఈ నాలుగు పాత్రల మీద కథ నడుస్తుంది. మాధవ్ శ్రీ మంతుల బిడ్డ. శాలిని మధ్య తరగతి కుటుంబీకురాలు. ఏం జరిగినా అంతా మనమంచికే అని ఆనందపడతాడు మాధవ్. తాను చదువుతున్న కాలేజీలో శాలినిని చూస్తాడు. ఆమె అందానికి అతను ఆకర్షింపబడుతాడు. ఆ తర్వాత ప్రేమలో పడతాడు. తన ప్రేమను ఆమెకు చెప్తాడు. తనను ప్రేమించమని ఆమెను కోరుతాడు.

శాలిని దృక్పథం వేరు. అందమైన అమ్మాయిలను చూచి వెంటపడే యువకులంటే ఆమెకు మంట. ముందు వెనుకలు ఆలోచించకుండా ఒకరి విషయాలు ఒకరు అర్థం చేసుకోకుండా హఠాత్తుగా నిన్ను ప్రేమించేశాను, నువ్వూ నన్ను ప్రేమించు అనే ఆవేశపరులైన యువకులన్నా ఆమెకు చిరాకు. అందువల్లనే ఆమె మాధవ్ ప్రేమను తిరస్కరిస్తుంది. అయినా మాధవ్ పట్టువీడకుండా ఆమె ప్రేమకోసం ప్రాధేయపడతాడు. నవ్వుతాను నీతోనే, నడుస్తాను నీతోనే, దాంపత్యం సాగిస్తాను నీతోనే అంటూ అతని ప్రేమ హృదయం గానం చేస్తుంది. అతని పట్టుదలను మెచ్చుకుంటూ నువ్వు ఏం చెయ్యమన్నా చేస్తాను, కాని నిన్ను మాత్రం నేను ప్రేమించను అని చెప్తుంది ఆమె. ఒక నెల రోజులు నన్ను ప్రేమించినట్టు నటించమని మాధవ్, శాలినిని కోరుతాడు. ఆమె అందుకు అంగీకరిస్తుంది. అలా నటించటంతో శాలినికి తనపై ప్రేమ అంకురిస్తుందని మాధవ్ ఆశపడతాడు. శాలిని ప్రేమ నటించటాన్ని ఆమె తండ్రి అంగీకరించడు. శాలిని నటన నిజమైన ప్రేమగా మారి ఆమె పెళ్లి మాధవ్‌తో జరిగితే మంచిదే, కాని ఆమె ప్రేమ పుట్టుక నెల రోజుల తర్వాత మాధవ్‌కు దూరమైతే, అప్పుడు శాలినిని ఎవరు పెళ్ళాడుతారు, ఈ వాదనను శాలిని తండ్రి లేవనెత్తుతాడు.

చివరన మాధవ్ పట్ల శాలినికి ప్రేమ చిగురిస్తుంది. అప్పుడు తెలుస్తుంది శాలినికి మాధవ్ శ్రీమంతుడని. అతని సిరిసంపదలను ఆశించి అతన్ని ప్రేమించానన్న నింద రాకుండా వుండాలని ఆమె అతనికి దూరమౌతుంది. శ్రీమంతుడుగా కాక, ఒక మామూలు వ్యక్తిగా తనకు నచ్చిన అమ్మాయిని పెళ్లాడుతానన్న ఆలోచన వున్న మాధవ్, శాలినిని పెళ్ళాడుతాడు.

కథలోని సన్నివేశాలన్నీ పాత పంథాలో సాగుతాయి. గతంలో చాలా ప్రేమ సినిమాల్లో వచ్చిన విషయాలే ఇందులో చోటు చేసుకున్నాయి. మాధవ్

కొరవ 11వ పేజీలో

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

వారఫలాలు

తేది 13.7.2002 నుంచి 19.7.2002వరకు పుష్యమంలో శనిరాహుపులు; మిథునంలో బుధుడు 16తేది వరకు రవి; కర్కాటకంలో కుజ, గురువులు మరియు 17తేది నుంచి రవి; సింహంలో శుక్రుడు; సింహ, కన్య, తులలో చంద్రుడు; వృశ్చికంలో కేతువు

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)

అన్ని రంగాలవారికి ఆర్థికపరమైన వ్యాపకాలు పెరుగుతాయి. కుటుంబ వ్యవహారాలలో శ్రద్ధచూపరు. బంధుమిత్రులతో స్వల్ప విభేదాలు రావచ్చు. వాహన, స్థలవస్తువులుకొని ప్రయత్నం జరుగవచ్చు. ఉద్యోగార్హులకు అవకాశాలు. దూర దేశ ప్రయాణాలుంతవచ్చును. ఉద్యోగులకు మంచి గుర్తింపు సమర్థత ఉంటుంది. పెండింగ్ వ్యవహారాలు పరిష్కారానికి వస్తాయి. సన్నిహితులకు స్వల్ప అనాలోచిత నిర్ణయాలు జరుగవచ్చు.

వృషభం

(కృత్తిక2,3,4 పాదాలు, రోహిణి,మృగశిర 1,2పాదాలు)

వ్యవహార నిర్వహణలో సామర్థ్యం బాగున్నా, పనుల వత్తిడి ఎక్కువగా ఉంటుంది. వృత్తి వ్యాపార రంగాల వారికి ఆదాయం బాగానే ఉంటుంది. అయితే అనవసర ఖర్చులు, అనవసర ప్రయాణాలు తప్పవు. దైవకార్యాలలో పాల్గొంటారు. శుభకార్య ప్రయత్నాలు ముమ్మరం కాగలవు. రాజకీయ పలుకుబడి, అధికారుల సహకారం బాగుంటుంది. కొత్త పరిచయాలు, ప్రముఖులతో కలయిక ఉంటుంది. వ్యాపార పెట్టుబడులలో భాగస్వామ్యం, పనులు స్వల్ప ఆటంకాలతో సాగడం, కొద్ది ఆరోగ్య లోపం ఉంటుంది.

మిథునం

(మృగశిర3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆర్థిక పరమైన పెరుగుదల, ఆదాయం వృద్ధి చేసుకొనే అవకాశాలుంటాయి. కాని కొన్ని ఖర్చుల నుండి తప్పించుకొనలేరు. కొంత మానసిక వత్తిడి ఉంటుంది. పనులు జరగడంలో జాప్యం, ఇతరుల పనులకు మాత్రం సహాయం చేస్తారు. ఉద్యోగులకు గుర్తింపు గౌరవాలుంటాయి. దూర ప్రయాణాలు, కొత్త పరిచయాలు కలుగుతాయి. శుభకార్యాలు నిదానిస్తాయి. న్యాయపరమైన సమస్యలు పరిష్కారానికి వస్తాయి. క్రీయ విక్రయాలు నిర్ణయం కాగలవు. రాజకీయ ప్రాబల్యం పలుకుబడి, విద్యా ప్రగతి బాగుంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఆదాయానికి తగ్గ ఖర్చులుంటాయి. బంధువుల అనారోగ్య వార్తలు వింటారు. వ్యాపార పెట్టుబడి రంగాలలో అవకాశాలు చేజారి పోవచ్చు. చిన్న చిన్న విభేదాలు సన్నిహితులతో కలుగవచ్చు. కుటుంబ సౌఖ్యం, రాజకీయ, సామాజిక పలుకుబడి బాగుంటుంది. పనులు అనుకూలంగానే జరుగుతాయి. విదేశీ ప్రయాణ అవకాశాలు దొరకవచ్చు. ఉద్యోగ రంగం వారికి పని భారం ఎక్కువ. విద్యాప్రగతి బాగుంటుంది. మిత్రులను కలుసుకుంటారు. దైవ కార్యాలలో పాల్గొంటారు. వ్యవహారాలలో ఎక్కువ బడకుండా చూసుకొనండి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1పాదం)

పిల్లల స్థితి గతులను గూర్చిన చింతన ఎక్కువగా ఉంటుంది. ఖర్చులు ఆదాయంతో పోటీ పడతాయి. స్థిరాస్తుల వ్యవహారాలు తెగవు. అదనపు ఖర్చులు పెట్ట వలసి రావచ్చు. ఉద్యోగులకు పని భారం పెరుగుతుంది. అధికారులను గమనించుకోకపోతే ఇబ్బందులు పడతారు. స్థాన మార్పులు, వాహన రిపేర్లు, అనుకోని ప్రయాణాలు చేస్తారు. శుభకార్యాల పనులు పెండింగ్‌లో పడతాయి. చదువుపై శ్రద్ధకు తీరిక దొరకదు. పెట్టుబడులలో గాని వాణిజ్య విస్తరణలో గాని అవకాశాలు బాగుంటాయి.

కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

ఆదాయం ఆశించినంత లేకపోగా ఖర్చులు పెరుగుతాయి. కుటుంబ సభ్యులు అనారోగ్య పీడితులు కాగలరు. సాంస్కృతిక రంగాల వారికి, వ్యవసాయ రంగాలవారికి ఇబ్బంది రోజులు. అనుకున్న పనులు ముందుకు సాగుతాయి. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి.

పంచాంగం

తేది 17బుధవారం కర్కాటక సంక్రమణం, దక్షిణాయన ప్రారంభం.
తేది 20 శనివారం తొలిఏకాదశి

జూలై తిథులు
ఆషాఢశుద్ధ

తేది 13 శని తదియ ప11.20గం.లకు
తేది 14 ఆది చతుర్థి ఉ 9.10గం.లకు
తేది 15సోమ పంచమి ఉ 7.00గం.లకు
పిదప షష్టి రా 4.40గం.లకు
తేది 16మంగళ సప్తమి రా 2.00గం.లకు
తేది 17బుధ అష్టమి రా 11.40గం.లకు
తేది 18గురు నవమి రా9.45గం.లకు
తేది 19శుక్ర దశమి రా 7.10గం.లకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

తుల

(చిత్త 3,4పాదాలు,స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

కుటుంబంలో కొద్దిపాటి విభేదాలుండవచ్చు. ఆరోగ్యం కూడా బాగుండదు. పనులు అనుకున్నంత సులువుగా జరగవు. బిడ్డల విద్యా విషయంగా కొంత ఆందోళన ఉంటుంది. వృత్తి, వ్యాపార పెట్టుబడి, వాణిజ్య రంగాలలో భాగస్వామ్యం దొరుకుతుంది. ఉద్యోగులకు స్థానమార్పు, పనిపత్తిడి బాగుంటుంది. బిడ్డలు విద్యారంగంలో కుదుట పడతారు. కోర్టు వ్యవహారాలు, క్రయ విక్రయాలు నిర్ణయం కాగలవు.

వృశ్చికం

(విశాఖ4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

అనుకున్న పనులు సరిగా జరుగక పత్తిడికి గురవుతారు. ఖచ్చితమైన నిర్ణయాలు చేయలేరు. ఆశించినంత రాబడి ఉండదు. వ్యవసాయ, పేర్లు, పెట్టుబడి రంగాలలో పరిస్థితి ఆశాపహంగా ఉంటుంది. అధికార వర్గాలతో విభేదాలు కలుగవచ్చు. సన్నిహితులు, బంధువుల వల్ల సమస్యలు వస్తాయి. బంధు అనారోగ్య వార్తలువింటారు. కుటుంబ ఖర్చులు, వాహన రిపేర్లు పెరుగుతాయి. విద్యార్థులకు ప్రగతి బాగుంటుంది.శుభకార్య ప్రయత్నాలలో కొద్ది అనుకూలత, కుటుంబసౌఖ్యం బాగుంటుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

కుటుంబంలో భేదాభిప్రాయాలు వస్తాయి. బంధువర్గం వల్ల సమస్యలు రావచ్చు. బిడ్డల విద్యా, ఉద్యోగ విషయాల గూర్చి ఆందోళన ఉంటుంది. తండ్రివర్గ బంధువులకు అనారోగ్యం, స్థిరాస్తుల సంబంధమైన చిన్న సమస్యలు ఎదుర్కొనవచ్చు. అనవసర ప్రయాణ శ్రమ ఉంటుంది. ఉద్యోగులకు గుర్తింపు గౌరవాలు, అధికారుల తోడ్పాటు, సన్నిహిత సహచర్యం ఉంటుంది. కేసులు రాజీకి రావచ్చు. విద్యార్థులకు వ్యాపకం పెరిగి చదువుపై శ్రద్ధ తగ్గుతుంది.

మకరం

(ఉత్తరాషాఢ2,3,4పాదాలు, శ్రవణ,ధనిష్ఠ1,2పాదాలు)

ఆర్థిక ఇబ్బందులుంటాయి. పనులు అయినట్లే ఉంటాయి కాని ఫలితముండదు. రావలసిన బాకీలు నిలబడిపోవడం, ఇవ్వవలసిన వాటికి పత్తిడి పెరగడం జరుగుతుంది. కుటుంబ సభ్యులకు ఆరోగ్యం కూడా పరిగాకుండదు. కుటుంబ పెద్ద, సహకారాలు బాగుంటాయి. ఉద్యోగులకు మంచి సమయం. వారం మొదటి ప్రయాణాలు, ప్రముఖులను కలుసుకోవడం, వాహన వస్తువులు కొనుగోలు చేస్తారు. విద్యాప్రగతి బాగుంటుంది. రాజకీయపర్గాలకు మంచి సమయం.

కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

ఆర్థిక అభివృద్ధికి మంచి అవకాశాలు లభిస్తాయి. పెట్టుబడులు పెడతారు. ఆదాయం పెరుగుతుంది. మూత పరిచయాలు, బిడ్డల విద్యా, ఉద్యోగ విషయాలలో కుదుటపడటం జరుగుతుంది. రుణాలు, దూరం నుండి వర్తమానాలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతిగాని, స్థానమార్పుగాని ఉంటుంది. స్థిరాస్తులపై లాభం, పాత పనుల విషయాలు, కేసుల విషయాలు రాజీకి వస్తాయి. తండ్రివర్గ బంధువుల ఆరోగ్యం సరిగా ఉండదు.

మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

అన్నిరంగాలవారికి ఆదాయం బాగుంటుంది. అనుకున్న పనులు పాఫీగా జరిగిపోతాయి. కుటుంబసౌఖ్యం, ఆర్థికాభివృద్ధికి అవకాశాలు, పెట్టుబడికి రుణాలు పొందుతారు. స్థిరాస్తులు, వస్తువాహనాలు కొనడం జరుగుతుంది. వ్యవహారాలు, కేసులు సర్దుబాటు కాగలవు. ఉద్యోగార్హులకు చిరు అవకాశాలు వస్తాయి. అధికారుల సహకారం పూర్తిగా పొందుతారు. కుటుంబముఖ్యులకు ఆరోగ్యం బాగుండదు. విద్యార్థులకు ప్రగతి బాగుంటుంది.

జనవాణి

3వ పేజీ కొరవ

త్వం నిర్ణయించడం మంచి నిర్ణయం. వేలాది ఎకరాల దేవాలయ భూములలో ఎక్కువ భాగం రాజకీయ నాయకులు బినామి పేర్లతో స్వాహా చేసినవే. అందువల్ల ఈ భూములను రాజకీయ జీవుల కబంధ హస్తాల నుంచి విడిపించాలి. తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తులు సైతం కబ్జాలో వున్నాయంటే ఈ శాఖ సిబ్బంది ఎంత కుంభకర్ణ నిద్రలో వున్నారో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం ఇకముందైనా ఆక్రమణదారులపై గట్టి చర్యలు తీసుకోవాలి. ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలే తప్ప బుజ్జగింపులు పనికిరావు.

నెల్లూరు — కె.సుదర్శన్

ఎందుకీ కాలేజీలు?

రాష్ట్రంలోని ప్రతి డివిజన్ కేంద్రంలో రెండు, మూడు ఇంజనీరింగ్ కాలేజీలు వెలిశాయి. కాని వీటిలో కనీస సౌకర్యాలు లేవు. నెల్లూరు జిల్లాలోని పరిశీలిస్తే నెల్లూరు, కావలి, గూడూరు, సూళ్లూరుపేట, వెంకటాచలం, విద్యానగర్‌లలో ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. వీటిలో అన్ని సౌకర్యాలు వున్న కాలేజీలన్నీ అందరికీ తెలుసు. విద్యార్థులందరికీ సౌకర్యవంతమైన విద్య అందుబాటులోకి రావాలంటే కొన్ని మంచి నిర్ణయమే. కాని నాణ్యమైన విద్య నందించకుండా ఎన్ని కాలేజీలు ప్రారంభించినా ఏమి ప్రయోజనం?

నెల్లూరు — వి.సునీత

ఇదెక్కడి న్యాయం?

రెండు వారాల క్రితం భారతదేశ పర్యటనకు వచ్చిన నేపాల్‌రాజు జ్ఞానేంద్ర గౌహతిలోని కామాఖ్య ఆలయాన్ని, కోల్‌కత్తాలోని కాళికాదేవి ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఇక్కడ పూజలు చేసి నేపాల్‌దేశం హితం కోరి కొన్ని నేరులేని జీవాలను బలిచ్చారు. బలులు జంతు సంరక్షణ చట్టం క్రింద నేరం. కాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బలులను అడ్డుకోలేదు. విదేశస్తులకు, పెద్దలకు, పేదలకు ఒక్కొక్క న్యాయాన్ని అమలు పర్చాలని రాజ్యాంగం చెప్పలేదు. కాని చట్ట, న్యాయ వ్యవస్థలు కూడా ఈ వ్యవహారంలో పౌనఃపున్యాలయ్యాయి. జంతు బలి అనాగరికం, అనాచారం, అసహ్యకరం, అనాలోచితం. ఈ దురాచారాన్ని అరికట్టను ప్రభుత్వాలు చిత్తశుద్ధిగా వ్యవహరించకపోతే మూగ జీవాల వుసురు వుండదు.

నెల్లూరు — సోలా బాలనీవేది

అమెరికా కంపెనీలు చేస్తున్న మోసం!

అమెరికాకు చెందిన వరల్డ్ డాట్‌కామ్ ప్రపంచంలోనే నెంబర్‌వన్ టెలీ కమ్యూనికేషన్ కంపెనీ. కాని తప్పుడు అకౌంట్లను చూపించి ప్రపంచంలోని ఇన్వెస్టర్లను మోసం చేసింది. అమెరికాకు సంబంధించిన విద్యుత్ కంపెనీ ఎన్రాన్ కూడా ఇదే బాటన నడిచింది. ఈ కంపెనీలు చేసిన మోసం వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ గందరగోళంగా తయారయ్యింది. ప్రపంచ పోలీసుగా చెప్పుకొనే అమెరికా ఇటువంటి మోసాలకు కళ్లెం వేయలేని అధ్యక్షుడు జార్జిబుష్, ప్రపంచానికి నీతులు చెబుతూ గురివింద గింజ సామెతను గుర్తుకు తెస్తున్నారు.

నెల్లూరు — జె.పోలిరెడ్డి

పత్రికలపై విదేశీ దురాక్రమణ

ప్రపంచీకరణ మూలంగా భారత దేశం పొందిన లాభమేమిటో అర్థం కావడం లేదు. ఈ బాటలోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో విదేశీ పత్రికల స్థాపన కొరకు ద్వారాలు తెరిచింది. విదేశీ పత్రికల వల్ల ఎన్నో అనర్థాలు వస్తాయని తలచే నెహ్రూమొదలు రాజీవ్ గాంధీ వరకు, ఈ ప్రతిపాదనను తిని పక్కన పెట్టారు. స్వదేశీ పత్రికలు దేశం హితం కోరితే, విదేశీ పత్రికలు తమ ప్రయోజనాలను ఆశించే వార్తలు వ్రాస్తాయి. ప్రజాస్వామ్యానికి జీవకర్ర అయిన పత్రికా రంగంలోకి విదేశీ మీడియా రావడం మంచిది కానేకాదు. ఇప్పటికే విదేశీ శాటిలైట్ ఛానల్స్‌పై నియంత్రణ లేకపోవడం వల్ల మన సంస్కృతికి జరుగుతున్న హాని అంతా, ఇంతాకాదు. సంస్కృతీ పరిరక్షకులమని చెప్పే బిజెపి నాయకులు ఒక పథకం ప్రకారం స్వదేశీ పత్రికల గొంతు నులమాలని చూస్తున్నారు. అందులో భాగమే తెహల్కా డాట్‌కామ్‌పై సిబిఐ దాడులు. భారత దేశంలో విదేశీ పత్రికల దురాక్రమణను ప్రజాస్వామ్య వాదులంతా ముక్త కంఠంతో ఖండించాలి.

నెల్లూరు — వాస్తు రామచంద్ర

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

ఆలోచించ వలసి వున్నది. మొన్నటి శాసనసభా ఎన్నికలు చూచిన తర్వాత అన్ని పక్షాలను కూడ గట్టుకొని పోటీ చేయడమే బాగుంటుంది. కాంగ్రెస్ సంఘం వారు ఈ విషయాన్ని గూర్చి ముందు చూపుతో ఆలోచించి తగు నిర్ణయం చేతురుగాక.

గవర్నమెంటు బస్సు బోల్తా

నాయుడుపేటకు దక్షిణంగా మూడు మైళ్లలో వున్న నెల్లబల్లి వద్ద గవర్నమెంటు ట్రాన్సు పోర్టు మద్రాసు బస్సు ఒక గుంటలో పడి 7తేది ప్రమాదానికి గురియైంది. ప్రాణ నష్టం లేదుగాని, గాయపడ్డ ఏడు మంది గూడూరు హాస్పిటల్లో చికిత్స నిమిత్తం చేర్చబడి, కోలుకుంటున్నట్లు తెలుస్తున్నది.

అవి - ఇవి

చెంచురామానాయుడు గారికి పుత్రోదయం: జిల్లా బోర్డు అధ్యక్షుడు శ్రీ చెంచురామానాయుడు గారికి 1తేది మద్రాసు లక్ష్మణస్వామి మొదలియార్ నర్సింగ్‌హోమ్‌లో పుత్రోదయమైంది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని పబ్లిక్ సంస్థలకేదైనా దానం చెయ్యమని నాయుడు గారికి మా విజ్ఞప్తి.

***

కోవూరు తాలూకా వెంకనపురంలో మున్సిఫ్ ఇంటికి దొంగ తనానికి వచ్చిన అతనిని తీవ్రంగా కొట్టారని అతనికి కాలు కూడా విరిగిందని తెలుస్తుంది.

-విమర్శకుడు

జమీన్‌రైతు చందా
సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ. 800లు

నెల్లూరుసంగతులు

4వేజీ కొరవ

విద్యుత్ కోత వల్ల మునిసిపల్ కొళాయిల్లో నీళ్లు సరిగ్గా రాక ప్రజలల్లాడి పోతున్నారు. పగటి పూట కోతకు ఆఫీసుల్లో పని స్తంభించి పోతోంది. రొయ్యల రైతులు, మోటర్లపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులు కన్నీళ్ల పర్యంతమవుతున్నారు. గ్రామాల్లో 12 గంటలకు పైగా కరెంట్ కోత కొనసాగుతోంది. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడం వల్ల విపరీతంగా పెరిగిన లోడ్‌వల్ల కోత విధించక తప్పదని విద్యుత్ శాఖాధికారులు చెబుతున్నారు. అన్ని రకాలుగా ఛార్జీలు పెంచి, రకరకాల అదనపు ఛార్జీలు వేల కోట్లు ప్రజల వద్ద నుంచి వసూలు చేస్తున్న ట్రాన్స్‌కో ఈ అత్యవసర పరిస్థితులలో పరాయి రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఇవ్వను ఏమి రోగం?

పోలీసు మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్

ఎపి పోలీసు మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం ఇటివల పోలీస్ క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా వి.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షునిగాఆర్. విజయ ప్రభావతి, కార్యదర్శిగా కె.ఆర్. సురేంద్ర బాబు, సహకార్యదర్శిగా కె.టి.విజయకుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్.వీర ప్రతాప్, కోశాధికారిగా బి.శ్రీనివాసులును ఎన్నుకొన్నారు. కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన వారిలో ఎన్వీ.రమణారెడ్డి, ఎన్.సురేష్ బాబు, సర్దార్‌షరీఫ్, డి.శ్రీనివాసులు, కె.భక్తవత్సలరెడ్డి వున్నారు. ఎన్నికలను ఎపి పోలీస్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీపతి జయశంకర్ పర్యవేక్షించారు.

రైల్వేయూజర్స్ అసోసియేషన్

నెల్లూరు జిల్లా రైల్వే యూజర్స్ అసోసియేషన్ సర్వ సభ్యసమావేశం 7తేది గిడ్డంగి వీధిలోని రామానుజ కూటంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా జివికె. బాబు, ఉపాధ్యక్షులుగా నలిశెట్టి చిన్నయ్య, పార్థసారథి, జితేంద్రనాథ్ బాబు, కార్యదర్శిగా కుంచం సత్యనారాయణ, సహకార్యదర్శులుగా బి.కృష్ణమూర్తి, పి.ఉమాపతి, ఎన్.నరసింహారావు, కోశాధికారిగా అమ్మత సుబ్రహ్మణ్యంను ఎన్నుకొన్నారు.

పోతన జయంతి సభ

వర్ధమాన సమాజం నేతృత్వంలో 4తేది టౌన్‌హాల్‌లో పోతన మహాకవి జయంతి సభ జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లా జడ్పర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజి తెలుగు లెక్చరర్ డాక్టర్ పొద్దుటూరి ఎల్లారెడ్డి పోతన భాగవతం - వామన వతారం అనే అంశంపై మధురంగా ప్రసంగించి, శ్రోతలను ఆనందపర వశులను గావించారు. సభాపోషకులు దొడ్ల భరత్‌కుమార్‌రెడ్డి తన తల్లి శేషమ్మ స్మృత్యంకంగా వక్తను సన్మానించారు. సభాధ్యక్షులు అగస్త్యారెడ్డి వెంకురెడ్డి సభను స్వాగతించి, వక్తను పరిచయం చేయగా, కార్యదర్శి పొన్నాల రామసుబ్బారెడ్డి చివరన ధన్యవాదాలు తెలియజేశారు.

అఖిలపక్షం

4వ పేజీ కొరవ

పులు చెల్లించి దర్జాగా రాత్రికి రాత్రే పక్కా కట్టడాలు కట్టేశారు.

ఈ ప్రాంతంలో అంకణం స్థలం 50వేలు ధర పలుకుతుంది. రోడ్డును ఆనుకొని వున్న ఈ స్థలంలో మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ కడితే మునిసిపాలిటీకి బోలెడు ఆదాయం వస్తుంది. మునిసిపల్ ఆఫీసుకు 200 మీటర్ల దూరంలోని విలువైన స్థలాన్ని కాపాడుకోలేకపోయిన మునిసిపాలిటీ వున్నట్లా? లేనట్లా?



వర్ధమాన సమాజం టౌన్‌హాల్ నిర్వహించిన పోతన జయంతి సభలో వక్త డాక్టర్ పి.ఎల్లారెడ్డిని సత్కరిస్తున్న సభాపోషకులు డిఎస్.రెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డిలతో సమాజం అధ్యక్ష కార్యదర్శులు వెంకురెడ్డి, రామసుబ్బారెడ్డి.

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

పట్ల ఒక స్నేహితురాలుగా వ్యవహరిస్తున్న శాలిని నేను నిన్ను ప్రేమించటం లేదు అని చెప్పినప్పుడు సిగ్గుతో తల వంచుకోవలసిన మాధవ్ సిగ్గూ ఎగ్గూ వదలి నీతోనే నాజీవితం, నువ్వు నన్ను ప్రేమించాలని శాలినిని వేధించటం, ఒక నెల రోజులు నన్ను ప్రేమించినట్టు నటించమని కోరటంలో సభ్యత పూర్తిగా లోపించింది. అవివాహిత అయిన శాలిని అందుకు అంగీకరించటం నీచాతినీచంగా వుంది. ఇలాంటి సందర్భాలు ఇంకా కొన్ని చిత్రాన్ని దెబ్బతీశాయి. ప్రేమికుల ఆటలు, పాటలు, ఆలింగనాలు, అర్ధ నగ్నాలు చాలు యువతను ఆకర్షించేందుకు అనే భావనతో దర్శకుడు వాటిని బాగానే చిత్రీకరించాడు. భేటా కె. నాయుడు ఈ దృశ్యాలకు తన కెమరాతో చక్కని సొంపు నింపాడు. విశ్వనాథ్ మాటలు బాగున్నాయి. చంద్రబోస్ పాటల్లో ప్రేమను శ్వాసించే కుర్రాళ్ళ స్పందన గోచరిస్తుంది. విద్యాసాగర్ సంగీతం చప్పగా వుంది. కొత్త నటుడు సూర్యప్రకాష్ నటనలో, వాచకంలో లోతు పాతుల్ని, లోటుపాటుల్ని విశ్లేషిస్తే, ఈ చిత్రం అతనికి శుభ సూచకమే అయినా, ఈ అంచనాలను మించి ఎదగాలంటే అతను నటనలో నడవాల్సిన రీతి పట్ల, మాటల నీటు ప్రయోగం పట్ల శ్రద్ధ వహించాలి. మెహెక్ కులుకు బెళుకులు ఇంపుగా వున్నాయి. ఆమె సుందరాకృతి శృంగారం వెదజల్లింది. సందర్భానుసారంగా పండిన సిసలైన హాస్యం లోపించింది. అసహజంగా వున్నా వంటవాడుగా బ్రహ్మానందం వింత హాస్యం కొంత నవ్విస్తుంది. తనికెళ్ల భరణి, ప్రకాష్‌రాజ్ బాగా నటించారు.

ప్రేమకు తాళి

9వ పేజీ కొరవ

పడలేదని చెబుతూంది. ప్రతి రోజూ స్వయంవరం కల వస్తుంటుంది. ఆ సమయంలో మా మమ్మీ వచ్చి తట్టిలేపుతుంది.రాజకుమారుని ముఖం హఠాత్తుగా మాయమవుతుందని చెప్పుకొచ్చింది. చదువుకొనే రోజుల్లో విజయవాడలో నేను నా ఫ్రెండ్ 'సంధ్య' కైనటిక్ హోండాలో ఎక్కి సిటీ అంతా తెగతిరిగే వాళ్లం. మళ్లీ అలా తిరగాలని మనసులో అప్పుడప్పుడు కోరిక రగులుతుంది. నేను తక్కువ సినిమాలు చేసినా, వసంతకోకిల చిత్రంలో శ్రీదేవి, కొన్ చిత్రంలో ఊర్మిళ వేసిన పాత్రలవంటివి చేయాలనే కోరిక తన మనసులో దాగుందని వివరించింది.

థర్డ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టాను

విజయనిర్మల కుమారుడు నరేష్ బాలనటుడిగా, నటుడిగా తన సినిమా ఇన్నింగ్ మొదలెట్టి ఇరవై యేళ్లయ్యింది. ఈ మధ్య ఎన్టీఆర్ నటిస్తున్న అల్లరి రాముడు చిత్రంలో నగ్మా భర్తగా నరేష్ కొత్త గెటప్‌లో కనిపిస్తున్నాడు. ఈ విషయమై ఆయన్ను అడగ్గా 20ఏళ్ల నా నట జీవితంలో సక్సెస్‌ఫుల్ ఆర్టిస్టుగా పేరుపొందాను. ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించబట్టి ఇంకా కొందరు నన్ను అభిమానిస్తున్నారు. బాలనటుడిగా, హీరోగా రెండు ఇన్నింగ్స్ పూర్తయ్యి అల్లరి రాముడు చిత్రంలో థర్డ్ ఇన్నింగ్స్ మొదలెట్టాను. భార్యకు విధేయుడైన పాత్రలో నటించినా హాస్యం, సెంటిమెంటుతో పాటు అన్నీ అంశాలుంటాయన్నారు. ఈ చిత్రంలో పాత్రకు అందరూ తనను అభిమానిస్తారని చెబుతున్నాడు నరేష్.

ఇంటికి వెళ్లిపోవాలనుకొన్నాను

తొలివలపు చిత్రంలో హీరోగా నటించిన, దర్శకుడు స్వర్గీయ టి.కృష్ణ కుమారుడు గోపీచంద్ జయంలో విలన్‌గా కనిపించి మంచి పేరు తెచ్చుకున్నాడు. ఇలా ఎందుకు నటించారంటే నిజం చెప్పాలంటే తొలివలపు తర్వాత ఒక సినిమా ఆఫర్ కూడా లేదు. మొదటి సినిమా బాగా ఆడకపోతే వచ్చే బాధ ఎలాంటిదో తెలిపొచ్చింది. ఒక సమయంలో ఇండస్ట్రీ నుంచి ఇంటికి వెళ్లిపోవాలనుకున్నాను. కానీ మరో పక్క టి.కృష్ణ కొడుకు ఫెయిల్ అయివెళ్లిపోయాడన్న పేరు వస్తుందనే బాధ. ఆ బాధలోంచి తపన ఆరంభమైంది. అలా ఆశ, నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్న సమయంలో దర్శకుడు తేజ పిల్చారు. జయంలో తేజ చెప్పినట్లే నటించాను. నిన్నటి వరకు అంకుల్ అని పలకరించిన పిల్లలు జయంలో నా పాత్రను చూశాక ఇప్పుడు దగ్గరికి కూడా రావడం లేదు. పరిచయమున్న అమ్మాయిలు భయంగా చూస్తున్నారు. నాలో నటుడున్నాడని తేజ వల్ల లోకానికి చాటి చెప్పగలిగానని ఆనందంగా చెప్పాడు గోపీచంద్. గోపీచంద్‌కు జయం తర్వాత పలు ఆఫర్లు వచ్చినా ఆచితూచి మంచి కథ వున్న చిత్రాలనే అంగీకరిస్తున్నాడు.

అసంతృప్తి

మొదటి పేజీ కొరవ

ఈ షాక్‌తో మొత్తం పదవీ పంపకాలే నిల్చిపోయాయి. మళ్లీ ఎప్పుడు మొదలౌతాయో తెలియదు. టిటిడి మాత్రం సాఫీగా జరిగిపోయింది. దానికి పప్పు చలపతి రావును నియమించారు. అయితే టిటిడి ఛైర్మన్ గిరి కోసం చాలా మంది ఎదురు చూస్తుండినారు. మొన్నటి మంత్రివర్గ విస్తరణలో పదవులు కోల్పోయిన మాజీ మంత్రులకు కూడా దీని మీద ఆశ వుండింది. కొందరు బడా పారిశ్రామికవేత్తలు కూడా ఈ పదవి తమకు ఇమ్మని ముఖ్యమంత్రి మీద వత్తిడి తెస్తుండినారు. కాని ఎవరూ వూహించని రీతిలో చలపతి రావుకు ఆ అందలం అందించారు.

హక్కులేదు

2వ పేజీ కొరవ



మనుబోలు మండలం పిడూరువిశింలో అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న సెర్ఫూడార శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ప్రక్కన నెల్లూరు ఎమ్మీ రాజేశ్వరమ్మ కూడా వున్నారు.

వంటివి తయారు చేయవచ్చు. ఆల్కహాల్ లైసెన్స్ వున్న ప్రతి ఫ్యాక్టరీ ఇబ్బడి ముబ్బడిగా డబ్బు పోగుచేసుకోవడం తెల్సిన సంగతే. ఇటీవల ఎథేనాల్ రసాయనాన్ని పెట్రోలుకు ప్రత్యామ్నాయంగా వాడే పరిజ్ఞానం వాడుకలోకి వచ్చింది. కొన్ని లాటిన్ అమెరికన్ దేశాలు ఎథేనాల్‌తో కార్లు నడిపిస్తున్నాయి. మన ఫ్యాక్టరీలో కూడా ఎథేనాల్ తయారు చేయవచ్చు మరొక ప్రక్క చెరకు పిప్పిని కాగితాల పరిశ్రమలో వినియోగిస్తున్నారు. ఈ చెత్తతో విద్యుత్ ఉత్పత్తి చేసి పరిశ్రమలు కూడా వస్తున్నాయి. చెరకు కంటే ఈ అదనపు ఉత్పత్తులలో లాభాలు బాప్తి. అందువల్లే ప్లెవేట్ పారిశ్రామికులు దీని కోసం పోటి పడుతున్నారు. అసలు ధరకంటే సగం విలువకు, అన్నీ సిద్ధంగా వున్న ఫ్యాక్టరీ దొరుకుతుంటే ఎవరు వదులుకుంటారు చెప్పండి?

ఇవన్నీ ప్రభుత్వాలకు తెల్సిన నిజాలు; కాని వాటిని దాచి పెట్టి తక్కువ ధరకు ఫ్యాక్టరీ అమ్మి, తాము స్వంత లాభం పొందడానికి కుట్ర పన్నుతున్నారు.

కేవలం ధర్నాలు, ఆందోళనల వల్ల ఫ్యాక్టరీ అమ్మకం ఆపడం అసాధ్యం. ఆల్విన్ అమ్మకం సమయంలో హైదరాబాద్‌లో ఎంత పెద్ద ఆందోళనలు జరిగింది అందరికీ తెల్సు; కాని పోలీసు బలగం వాడి క్రూరంగా అణిచి వేశారు ఆ ఆందోళనలను. మన రైతుల ఆందోళనను కూడా అట్లే తుడిచి పారేయడం చంద్రబాబుకు పెద్ద కష్టం కాదు. అందువల్ల ఈ అమ్మకం నిల్పడానికి ఏది సరైన మార్గమో అన్నీ రాజకీయ పక్షాలు, రైతు ప్రతినిధులు ఆలోచన చేసి, ఒక ప్రణాళిక ప్రకారం నడుచుకోవడం అవసరం.

అన్నీప్రముఖ కంపెనీల మందులు లభించును
వివేకా మెడికల్స్
పాగతోట, నెల్లూరు
ఫోన్: 327691

జమీన్‌రైతు చందా
సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ. 800లు

Registered : RN 1158 / 57

No. Plg. / RNP / 52 / 8 / 2000

నేతల తూట్లు

4వ పేజీ కొరవ

స్పిన్నింగ్ మిల్లు స్థలాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సన్నిహితులైన రిత్విక్ ప్రాజెక్ట్ లిమిటెడ్ సంస్థ 12కోట్ల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసింది. ఈ మొత్తంలో ఐదు కోట్ల రూపాయలు మాత్రమే ప్రభుత్వానికి చెల్లించి స్పిన్నింగ్ మిల్స్ ఎం.డి. బి.అమృతం నుంచి కొన్ని పత్రాలు స్వాధీనం చేసుకొన్నారు. పత్రాలు స్వాధీనం చేసుకొంటున్న ఫోటోలను పత్రికల్లో విస్తృతంగా ప్రకటనలిచ్చి వెనువెంటనే అనుమతులేవీ పొందకుండా ప్లాట్ల వ్యాపారం మొదలెట్టారు. పనిలో పనిగా స్పిన్నింగ్ మిల్ ప్రక్కనే వున్న రెండు ఎకరాల మేర ప్రభుత్వ స్థలం, రైల్వే స్థలాన్ని సైతం దురాక్రమించారు. అంకణం 20వేల రూపాయల చొప్పున అమ్ముతున్న ఈ స్థలంలో నాలుగు వైపుల రోడ్లకు, పార్క్, దేవాలయం వంటి వాటికి స్థలం రిజర్వు చేయాలి. ఇదంతా చేస్తే రెండెకరాల స్థలం పోతుందని భావించిన రిత్విక్ ప్రాజెక్ట్, మునిసిపల్ ప్లాన్ అప్రూవల్, హైదరాబాద్‌లో డిటిపి అప్రూవల్ వంటి వేవీ లేకుండా ప్లాట్లు అమ్మేస్తుంటే మునిసిపల్ కమిషనర్ మొదలు అందరూ ఉత్తభద్రయ్యలుగా చూస్తున్నారు. తాను మవా ఘటికుడనని వింత చేష్టల ద్వారా చాటే కమిషనర్ సోమిరెడ్డి మునిసిపల్ అప్రూవల్ లేదని ఇటీవల భక్తవత్సల నగర్, పద్మావతి సెంటర్, కొండాయపాళెం ప్రాంతాల్లో మధ్య తరగతీయులు కట్టుకొన్న ఇళ్లను దగ్గరుండి కూల్చించారు. కాని స్పిన్నింగ్ మిల్ స్థలం వైపు ఆయన పొరపాటున కూడా వెళ్లడం లేదు. ఇటీవల జరిగిన మునిసిపల్ సమావేశంలో అజెండాలో స్పిన్నింగ్ మిల్ అంశం వున్నా అందరూ సభ్యుల ముందు చర్చించకుండా, ఆ తర్వాత రహస్యంగా దీన్ని ఆమోదించినట్లు ఛేర్మన్ మినిట్స్ పుస్తకంలో వ్రాయించడం వెనుక కుదిరిన ఉచిత ప్లాట్ల ఒప్పందమే కారణమని ప్రత్యేకంగా చెప్పక్కరలేదనుకొంటాం. టౌన్ మధ్యలోని స్థలాన్ని కనీస అనుమతులు, నిబంధనలేవీ పాటించకుండా క్రయవిక్రయాలు జరుగుతుంటే వున్నతాధికారులెవరూ పట్టించుకోక పోవడం దారుణం. ఈ ప్రాంతం ఇండస్ట్రియల్ ఏరియాలో వుంది. నిబంధనల ప్రకారం ఇప్పుడు ఇళ్ల స్థలాల కోసం ప్లాట్లు అమ్మే హక్కు వారికి లేదు. ఈ స్థలం ఇండస్ట్రియల్ ఏరియా నుంచి రెసిడెన్షియల్ ఏరియాకు మార్చలేదు. అయినా పసుపు దొరల ప్రాపకంతో వ్యాపారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ లేదా విజిలెన్స్ అధికారి ఈ అక్రమంపై విచారణ జరిపించాల్సిన అవసరం వుంది.

సీనియర్ డాక్టరకు సన్మానాలు

డాక్టర్స్ డేను పురస్కరించుకొని నెల్లూరు ప్రజలకు పాతికేళ్లకుపైగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు సుందర రాజన్, భాస్కరరావు, శ్యామలమ్మ, ఎ.ఎస్.రెడ్డి, డాక్టర్ పెంచలయ్యలను ఘనంగా సన్మానించారు. మేళతాళాలు, వేద మంత్రోచ్చరణ మధ్య ఈ సన్మాన కార్యక్రమాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ పెంచల రెడ్డి నేతృత్వంలో ఐఎంఏ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఐఎంఎ నెల్లూరు శాఖ అధ్యక్షుడు డాక్టర్ సత్యనాథ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమ ఖర్చులను చిన్న పిల్లల డాక్టర్ శ్రీధర్ భరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కరీముల్లా వోరేషన్ బంగారు పతకాన్ని చెన్నైకు చెందిన డాక్టర్ నాగరాజుకు అందించారు. డాక్టర్ చిన్న పిల్లల్లో వచ్చే శ్వాసకోశ వ్యాధులపై వివరంగా మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని నెల్లూరు మెడికల్ సొసైటీ ఛేర్మన్ డాక్టర్ దొరస్వామినాయుడు, కార్యదర్శి డాక్టర్ ఈదూరు సుధాకర్ పర్యవేక్షించారు.



నెల్లూరులోని బాబు డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన డ్యాన్స్ పోటీల్లో విజేతలు నేతాజీ (ఎంఎస్ఆర్) పైలెట్ హైస్కూల్ విద్యార్థులు ఆశ్రిత, హర్షవర్ధన్‌లకు బహుమతినందిస్తున్న సినీ నిర్మాత మధుసూధన్. ప్రక్కన ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకుడు బాబు.

జనశక్తి నగర్‌లో చంద్రమోహన్ రెడ్డి

వాల్మీకి అంబేత్కర్ అవాజ్ యోజన పథకం క్రింద జిల్లాకు మూడు వేల ఇళ్లు మంజూరయ్యాయని, పట్టణాల్లో వీటిని నిర్మిస్తామని సమాచార మంత్రి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. 10తేది జనశక్తి నగర్‌లో అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఇళ్లను మంత్రి పరిశీలించి, బాధితులను పరామర్శించారు. ప్రమాదంలో కాలిపోయిన 17 ఇళ్లవారికి మంత్రి, ఇంటికి 500 రూపాయల వంతున ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం తరపున వెయ్యి రూపాయలను ఎమ్మార్వో ముందుగానే బాధితులకు అందించారు. మంత్రి వెంట మునిసిపల్ ఛైర్మన్ అనూరాధ, ఇన్‌చార్జి ఆర్డీఓ సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు కిలారి వెంకటస్వామి నాయుడు, శ్రీధరకృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, బుజ్జయ్య, ఎమ్మార్వో ధర్మయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.